TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

గురువారం ఫిబ్రవరి 5, 2026 | సంపుటి :01 | సంచిక :20 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,



## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం



2లో

## అణ్వాయుధాలు.. 'న్యూ స్టార్ట్'కు ది ఎండ్..!

- ఒప్పందం ముగిస్తే అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమితులు తొలగిపోతాయి
- దీంతో అణ్వాయుధ పోటీ మొదలయ్యే ప్రమాదం ఉందనే ఆందోళనలు
- ఒప్పందాన్ని మరో ఏడాది పొడిగిస్తే తాము ఒప్పుకుంటామని పుతిన్ ప్రకటించారు
- కానీ అమెరికా (ట్రంప్ యంత్రాంగం) నుంచి స్పష్టమైన ప్రకటన లేదు



2లో

## ఇండిగో షెడ్యూల్‌లో సర్దుబాటు.. ఆ మార్గాల్లో సర్వీసుల తగ్గింపు!



2లో

# ఏప్రిల్ తర్వాత పేదలకు లక్షలాది ఇళ్లు: సీఎం రేవంత్‌రెడ్డి

- మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- ప్రస్తుతం 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ
- వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుందని సీఎం వ్యాఖ్య
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదని ధీమా
- బీఆర్ఎస్ అభ్యర్థులకూ ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- సంక్షేమ పథకాల అమలులో వివక్ష లేదని స్పష్టం



గూడూరు: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు.“రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి.

వివరాలు 2 లో..

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

## వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించండి

- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో మంత్రి అచ్చెన్నాయుడు భేటీ
- రైతన్నలకు అండగా నిలిచేలా బడ్జెట్ కూర్పుపై సుదీర్ఘ చర్చ
- పాడి పరిశ్రమను ప్రోత్సహించేలా నిధుల కేటాయింపుపై విజ్ఞప్తి
- రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యత
- బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తామని ఆర్థిక మంత్రి హామీ



2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతన్నలకు బలమైన అండగా నిలిచేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి, అలాగే రాష్ట్రంలో పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహించే దిశగా వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాదకత వృద్ధి, ఆధునిక సాంకేతికత అమలు, పశుసంవర్ధక రంగ విస్తరణ వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు.

వివరాలు 2 లో..

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పవన్



హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయనున్నారు. ఈ నెల 7, 8వ తేదీల్లో ప్రచారం చేసేందుకు రానున్నారు. ఈ మేరకు జనసేన కేంద్ర కార్యాలయం వెల్లడించింది. భాజపా, జనసేన అభ్యర్థుల తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ తెలిపింది. పవన్ ఎన్నికల ప్రచార షెడ్యూల్, రూట్ మ్యాప్‌ను త్వరలో ప్రకటిస్తామని పేర్కొంది.

## మోడీ సర్కార్ తెచ్చిన కొత్త చట్టం పేదల పొట్ట కొట్టడమే

- సత్యసాయి జిల్లాలో మూడో రోజు మన్రేగా పరిరక్షణ యాత్ర
- రాఘవంపల్లిలో కూలీలతో కలిసి పనులు చేసిన షర్మిల రెడ్డి
- ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది
- కొత్త చట్టంతో మళ్ళీ వలసలు, ఆకలి చావులు పెరుగుతాయి
- రాష్ట్రంలో 50 లక్షల జాబ్ కార్డుల తొలగింపు దుర్మార్గం



సత్యసాయి జిల్లాలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టిన మన్రేగా పరిరక్షణ యాత్ర మూడో రోజుకు చేరింది. ధర్మవరం నియోజకవర్గం రాఘవంపల్లి వద్ద ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న ఆమె కూలీలతో కలిసి పలుగు, పార పట్టారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో కరువు పని పథకం మొదలైందని, కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఈ పథకం అద్భుతంగా నడిచిందని తెలిపారు.

వివరాలు 2 లో..

## సిట్ విచారణ పేరుతో డైవర్షన్ గేమ్: కేటీఆర్

- సిట్ విచారణ పేరుతో డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు అని కేటీఆర్ విమర్శ
- ఫోన్ ట్యాపింగ్ కేసులో వరుస విచారణలు అనుమానాలకు దారి తీశాయని వ్యాఖ్య
- ఆరా తీస్తే సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం బయటపడిందని ఆరోపణ
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు
- రేవంత్‌రెడ్డి బినామీ కంపెనీకి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిందని ఆరోపణ



### రూ.6 వేల కోట్ల టెండర్లు ఇచ్చారని విమర్శ

హైదరాబాద్: సిట్ విచారణ పేరుతో డైవర్షన్ గేమ్ ఆడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వరుసగా విచారణ చేస్తుంటే అనుమానం వచ్చిందని తెలిపారు. ఆరా తీస్తే సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం బయటపడిందన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.“రేవంత్‌రెడ్డి బినామీ కంపెనీకి సుప్రీంకోర్టు ఇటీవల నోటీసులు ఇచ్చింది. దివాలా తీసిన ఇన్‌ఫ్రా సంస్థకు రూ.6 వేల కోట్ల టెండర్లు ఇచ్చారు. గతంలో రేవంత్‌పై ఐటీ సోదాలు జరిగాయి. ఇన్‌ఫ్రా కంపెనీలో సీఎం పెట్టుబడులు ఉన్నాయి. 2023లోనే కేఎల్ఎస్ఆర్ సంస్థ దివాలా తీసింది. ఈ కంపెనీకి ఎందుకు టెండర్లు ఇచ్చారని సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ బినామీ వ్యవహారం బయటకు రాకుండా చేయాలనే సిట్ విచారణతో డ్రామా ఆడుతున్నారు” అని కేటీఆర్ విమర్శించారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

- పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్
- స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్
- తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాని వెల్లడి



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ తీర్పు ఇచ్చారు. దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. సంజయ్‌పై అనర్హత కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇక, పార్టీ ఫిరాయిపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంజయ్ సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యేకు కూడా క్లిన్ చిట్ ఇచ్చేశారు స్పీకర్.

వివరాలు 2 లో..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 5, 2026

# సంపాదకీయం

## వాణిజ్య బంధాలూ సమర వివాదాలూ

రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రెండో రోజే పార్లమెంటులో తీవ్ర గందరగోళం నెలకొన్నది. దీన్నిబట్టి చూస్తే అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరగాలన్న ఉద్దేశం అటు ప్రతిపక్షాలకు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ ఉన్నదా అన్న అనుమానం వస్తోంది. సాధారణంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగడం ఆనవాయితీ. ఆ తర్వాతే బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చలు మొదలవుతాయి. పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి వెలువరించే ప్రసంగం ఒక రకంగా ప్రభుత్వ విధాన డాక్యుమెంట్. నిజానికి మోదీ ప్రభుత్వం అమలుపరుస్తోన్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇస్తోన్న ప్రాధాన్యం గురించి రాష్ట్రపతి ప్రపంగం వివరించింది.. రాజకీయ విభేదాలు విస్మరించి వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా జాతీయ ప్రజాప్రతినిధులు అందరూ దేశ ప్రయోజనాలకోసం కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. విచిత్రమేమంటే బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి రోజే పాలక, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలతో సభా సమావేశాలు కొనసాగలేని పరిస్థితి ఏర్పడింది. ఇందుకు ఎవరు కారణం? రాష్ట్రపతి ప్రసంగంపై సోమవారం నాడు ప్రారంభమైన చర్చలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య కాంగ్రెస్‌పై వాడి వేడి బాణాలు సంధించారు. భారతీయ నాగరికత, సంస్కృతి, జాతీయవాదం, దేశభక్తి అనే వాటికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకమని ఆయన మాట్లాడిన మాటలు కాంగ్రెస్‌ను రెచ్చగొట్టాయి.

ఇప్పటికే అనేక గాయాలతో రెచ్చిపోతున్న కాంగ్రెస్ ఊరుకుంటుందా? ఆ వెంటనే కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రంగంలోకి దిగి తమ దేశ భక్తిని, జాతీయవాదాన్ని శంకించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'మా దేశ భక్తి గురించి, భారతీయ సంస్కృతి గురించి బీజేపీ యువ ఎంపీ వ్యాఖ్యలు చేసినందుకే నేను కొన్ని వాక్యాలను చదివి వినిపించదలుచుకున్నాను' అని రాహుల్ మొదలుపెట్టారు. 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పేరిట 2020లో చైనాతో జరిగిన సరిహద్దు ఘర్షణపై మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రచించిన పుస్తకంలో ఉన్న అంశాలపై 'కారవాన్' అనే పత్రిక వెలువడిన ఆ పుస్తక భాగాలను చదవ సాగారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురించి నరవణే రాసిన వాక్యాలను చదవడం మొదలుపెట్టగానే బీజేపీ ఎంపీలు తీవ్ర గందరగోళం సృష్టించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇంకా ప్రచురణ కాని ఆ పుస్తకంలోని వాక్యాలను ఎలా చదువుతారని మంత్రులు ప్రశ్నించారు. స్పీకర్ ఓం బిర్లా కూడా 342 నిబంధన క్రింద అలా చదవడం కుదరదని స్పష్టం చేశారు. అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్యే కాక, స్పీకర్‌కూ, ప్రతిపక్ష సభ్యుల మధ్య కూడా వాగ్వివాదం జరిగింది. మంగళవారం కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. తాను నరవణే పుస్తకంలో ఉన్న అంశాలు సరైనవేనని సాధికారికంగా చెబుతున్నానంటూ రాహుల్ స్పీకర్‌కు నోట్ సమర్పించి మరీ మళ్లీ ప్రసంగం ప్రారంభించారు. అయితే అధికార పక్షం వారు యథా ప్రకారం రాహుల్ మాట్లాడకుండా అడ్డుకున్నారు. ప్రధానమంత్రి అన్న పదం ఉచ్చరించినప్పుడల్లా స్పీకర్ అడ్డుకున్నారు. రాహుల్‌ను అడ్డుకుంటున్నారని గందరగోళం సృష్టించినందుకు ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలను సస్పెండ్ చేశారు. చివరకు అనేక వాయిదాల తర్వాత సభ మళ్లీ బుధవారానికి వాయిదా పడింది.

అసలీ పరిస్థితి ఎందుకు వచ్చింది? తేజస్వి సూర్య విమర్శనాస్త్రాలే కాంగ్రెస్‌ను రెచ్చగొట్టాయా? జనరల్ నరవణే పుస్తకంలోని అంశాలను రాహుల్ ప్రస్తావించకుండా బీజేపీ ఎందుకు అడ్డుకుంటోంది? నిజానికి నరవణే పుస్తకం వెలుగులోకి రాకుండా గత రెండేళ్లుగా కేంద్రం అడ్డుకుంటోంది. ఆ పుస్తకం ప్రచురించడానికి రక్షణమంత్రిత్వ శాఖ, విదేశాంగమంత్రిత్వ శాఖ ఇంతవరకూ పబ్లిషర్‌కు అనుమతినీయలేదు. 'నేను రాయాల్సింది రాశాను. ఇక ఆ పుస్తకాన్ని ఎలా విడుదల చేయాలో పబ్లిషరే తేల్చుకోవాలి' అని నరవణే అన్నారు. ఆ పుస్తకంలో తాను రాసిన అంశాలపై వస్తున్న వివాదం విషయమై కూడా ఆయన ఏ మాత్రం స్పందించలేదు. 'కారవాన్'లో వచ్చిన పుస్తక భాగాలపై కూడా ఆయన వ్యాఖ్యానించలేదు. అంటే తాను రాసిన వాటికి ఆయన కట్టుబడి ఉన్నట్లే కదా.

భారత్ చైనాల మధ్య సరిహద్దు ఘర్షణలు కొత్త కాదు. ఆ పొరుగు దేశంతో విభేదాలు యుద్ధానికి దారితీయడంలో నెహ్రూ ప్రభుత్వ తప్పిదాల గురించి అనేక పుస్తకాలు వచ్చాయి. చైనాతో యుద్ధం జరుగుతున్నప్పుడు అసోంను కోల్పోతామేమోనన్న ఆవేదనను నెహ్రూ వ్యక్తపరిచారు. 'నా హృదయం అసోం ప్రజలకోసం తపిస్తోంది..' అన్న ఆయన ఆవేదనాపూరిత వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. కాంగ్రెస్ హయాంలో జరిగిన అనేక తప్పిదాలు, సంభవించిన పరాజయాలు, వాటిల్లిన వైఫల్యాలను కప్పిపుచ్చడానికి ఎవరూ ప్రయత్నించలేదు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ దేశ రక్షణ, భద్రత నుంచి అనేక విషయాల్లో ఆత్మరక్షణలో పడేందుకు, ఎన్నికల పరాభవాల నుంచి కోలుకోలేకపోతున్నందుకు అవే కారణం. మరి మోదీ హయాంలో ఇలాంటి విషయాలపై చర్చ జరిగేందుకు కూడా ఆస్కారం లేకుండా పోతోంది. ఏ చిన్న విజయం లభించినా ఉప్పొంగిపోయి, అమితోత్సాహం ప్రదర్శించి ప్రచారార్భాటాలు చేసేవారు జాతీయ ప్రాధాన్యమున్న వివాదాలపై చర్చించడానికి నిరాకరించడం దేనికి? జనరల్ నరవణే పుస్తకం బయటకు వచ్చి ఉంటే దానిపై కొద్ది రోజులు చర్చ జరిగి సమసిపోయివుండేది. గల్వాన్ లోయలో చైనా చొచ్చుకువస్తున్నప్పుడు 'మీకేది సముచితమో అదే చేయండి' అని ప్రధానమంత్రి తనకు చెప్పారని రక్షణమంత్రి వెల్లడించినట్లు నరవణే రాశారు. ఆ సమయంలో జరిగిన ఘటనలేమిటో, ఎంతమందితో ఎన్ని చర్చల తర్వాత, ఎన్ని తర్జనభర్జనల తర్వాత ప్రధానమంత్రి సమస్యను ఆర్మీకే వదిలేయాలని అనుకున్నారో పార్లమెంటు సాక్షిగా వివరించడం సాధ్యం కాదు. అదే సమయంలో వివాదాన్ని పూర్తిగా తొక్కిపెట్టి పార్లమెంటులో ఎవరినీ గొంతెత్తనీయకుండా చేయడం కూడా రకరకాల అనుమానాలకు దారి తీస్తుంది.

నిజానికి బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్‌పై చర్చ జరగాలి. బడ్జెట్‌కు కొద్ది రోజులముందే యూరోపియన్ యూనియన్‌తో కుదిరిన 'సమస్త ఒప్పందాలకూ తల్లి' లాంటి ఒప్పందం కుదరడంపై సానుకూల చర్చ జరిగేందుకు వాతావరణం కల్పించాలి. అయితే నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై చర్చ రెండో రోజే నీరుకారిపోయింది. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మూడో బడ్జెట్ ఇది. ఆదాయం రూ.36.5 లక్షల కోట్లు, ఖర్చులు రూ. 53.5 లక్షల కోట్లు కనుక దాదాపు రూ.12 లక్షల కోట్లు అప్పు చేయాలని, మిగతా మొత్తాన్ని ప్రజల నుంచి, పెట్టుబడుల ఉపసంహరణ నుంచి సేకరించాలని నిర్ణయించారు. మూలధన వ్యయం క్రింద రూ. 12.20 లక్షల కోట్లు కేటాయించడం, అందులో దాదాపు సగం రహదారి, రైల్ నెట్ వర్క్‌కు మళ్లించడం, ఉత్పాదక రంగానికి చేయూత నివ్వడం, పారిశ్రామిక కారిడార్లను ప్రకటించడం, ఆహార ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం, గ్లోబల్ మార్కెట్‌లకు ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లకు అనువుగా దేశాన్ని సంసిద్ధం చేయాలనుకోవడం... ఇత్యాదులన్నీ మెరుపుల్లా కనిపించవచ్చు. అయితే ఇవేవీ ఒక్కసారి భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఉవ్వెత్తున పుంజుకునేలా చేయకపోవచ్చు. ఆర్థిక సర్వే సూచించిన నిర్మాణాత్మక సంస్కరణలపై విధాన నిర్ణయాలు తీసుకోలేకపోవచ్చు కాని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొన్ని ప్రకటనలు చేసి తప్పించుకున్నట్లుగా కనపడుతోంది.మార్కెట్ అనేది ప్రవాహం లాంటిది. దానికి ఎక్కడ అవరోధం కలిగినా మరో చోటికి ప్రవహిస్తుంది. తన దారిని తాను వెతుక్కుంటుంది. ట్రంప్ టారిఫ్‌లకు ప్రపంచం ఏమీ భయపడలేదు. అమెరికాను ఏకాకి చేసి దాని భాగస్వామ్య దేశాలు సైతం తమ వర్తక ఒప్పందాలను తాము కుదుర్చుకున్నాయి.

## ఏప్రిల్ తర్వాత పేదలకు లక్షలాది ఇళ్లు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారు" అని సీఎం విమర్శించారు.

## మోడీ సర్కార్ తెచ్చిన కొత్త చట్టం పేదల పొట్ట కొట్టడమే

మొదటిపేజీ తరువాయి

మోడీ అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీని భ్రష్టు పట్టించి, పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా కేటాయించిన 86 వేల కోట్లు బీజేపీ కాంట్రాక్టర్ల జేబుల్లో పెట్టేందుకు 'విబి గ్రామ్ జి' అనే పనికిమాలిన చట్టాన్ని తెచ్చారని మండిపడ్డారు. ఈ చట్టం వల్ల రాష్ట్రాలపై 40 శాతం భారం పడుతుందని, నిధులు ఇవ్వకపోతే పథకం ఆగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 7 గంటల పని ఉంటే, కొత్త చట్టంలో 12 గంటలు పని చేయాలనడం పచ్చి మోసమని దుయ్యబట్టారు. 100 రోజులే పని కల్పించలేని వారు, 125 రోజులు ఇస్తామనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో దాదాపు 50 లక్షల జాబ్ కార్డులు తొలగించారని, ఇది పేదల పొట్ట కొట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన గ్రామంలో ఏ పని కావాలో కేంద్రం నిర్ణయించడం కాంట్రాక్టర్లను బతికించడానికేనని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు పేదలందరూ కాంగ్రెస్ చేసే పోరాటంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించండి

మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా వ్యవసాయ, అనుబంధ శాఖల పరిధిలో ముఖ్యమైన కార్యాలయ భవనాలు, మౌలిక వసతుల నిర్మాణం, కొనసాగుతున్న, ప్రతిపాదిత ప్రాజెక్టుల అమలుకు అదనపు నిధులు అవసరమని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖల కోసం అదనపు బడ్జెట్ కేటాయింపులు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు. ఈ విజ్ఞప్తిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందిస్తూ, రైతు సంక్షేమం, వ్యవసాయ, పశుసంవర్థక రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే బడ్జెట్‌లో ఈ రంగాలకు తగిన నిధులు కేటాయించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి

తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అణ్వాయుధాలు.. 'న్యూ స్టార్ట్'కు ది ఎండ్..!

మొదటిపేజీ తరువాయి

అమెరికా-రష్యా అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం ఫిబ్రవరి 5తో ముగియనుంది. దీంతో అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమితులు తొలగిపోనున్నాయి. ఈ ఒప్పందం ముగింపు అనేది అణ్వాయుధ పోటీకి దారితీయొచ్చనే భయాలు మొదలవుతున్నాయి. అయితే, అమెరికా ఈ ఒప్పందాన్ని కొనసాగించేందుకు ముందుకొస్తే.. తాము కూడా మరో ఏడాది పాటు దీనికి కట్టుబడి ఉంటామని రష్యా అధ్యక్షుడు ఇటీవల ప్రకటించారు. కానీ, ట్రంప్ యంత్రాంగం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. దీనిపై సరైన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ వర్గాలు ప్రకటించాయి.

నాటి ఒప్పందం..

అణ్వాయుధ నిల్వలకు సంబంధించి 1972లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, సోవియట్ నేత బ్రెజ్నెవ్‌ల మధ్య తొలిసారి ఒప్పందం జరిగింది. అయితే, 2001లో అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ సమయంలో అమెరికా బయటకు వచ్చింది. మళ్లీ 2010లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, రష్యా అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్‌ల మధ్య 'న్యూ స్టార్ట్' పేరుతో ఒప్పందం (చీవష ూూా=ు ుతీమ్ఫ్ఎ) కుదిరింది. దీని ప్రకారం.. ఇరుదేశాలూ 700 కన్నా ఎక్కువ క్షిపణులు, యుద్ధవిమానాలపై 1550 కన్నా ఎక్కువ అణ్వస్త్రాలను వినియోగానికి సిద్ధంగా ఉంచకూడదు. ఒకరి అణు కేంద్రాలను మరొకరు తనిఖీ చేసుకోవచ్చు. అయితే, ఇది 2021లోనే ముగియాల్సి ఉన్నప్పటికీ.. ఐదేళ్లపాటు పొడిగించారు.

విఫలమైతే విస్తరణే..!

తాజాగా అది ఫిబ్రవరి 5తో ముగియనుంది. 35 ఏళ్లలో తొలిసారి ఇలాంటి పరిస్థితి రావడంతో అణ్వాయుధాల సంఖ్యను పెంచుకునే అవకాశం లభిస్తుందనే ఆందోళన మొదలైంది. ఈ పరిస్థితి రష్యా, అమెరికా మధ్య అణ్వాయుధ పోటీకి దారితీయడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, 'అణు' ఘర్షణల ముప్పును పెంచుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒప్పందం కొనసాగింపుపై ఇరుపక్షాలు అంగీకరించడంలో విఫలమైతే.. అణ్వాయుధ విస్తరణ భారీగా పెరిగే అవకాశం ఉందని అమెరికాలోని ఆయుధ నియంత్రణ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డారిల్ కింబాల్ పేర్కొన్నారు. అమెరికా అణు నిల్వలపై పరిమితులు లేకుంటే ప్రమాదకరమైన ప్రపంచమే అవుతుందని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఇటీవల హెచ్చరించారు.

తమ జాతీయ ప్రయోజనాలను రక్షించుకునేందుకు అన్ని మార్గాలను (అణ్వాయుధాలను ఉద్దేశిస్తూ) ఉపయోగించడానికి రష్యా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలుపెట్టినప్పటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓ ఆర్డర్‌పై 2024లో ఆయన సంతకం కూడా చేశారు. అయితే, న్యూస్టార్ట్ ఒప్పందం పరిమితులపై ఇరు పక్షాలు చర్చించేందుకు అనుగుణంగా దీనిని మరో ఏడాది పొడిగించేందుకు సిద్ధంగా ఉన్నామని పుతిన్ ప్రకటించిప్పటికీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.

## ఇండిగో షెడ్యూల్‌లో సర్దుబాటు.. ఆ మార్గాల్లో సర్వీసుల తగ్గింపు!

మొదటిపేజీ తరువాయి

కార్యాచరణ సమస్యల కారణంగా దూరప్రాంతాలకు వెళ్లే తమ విమానాల షెడ్యూల్‌లో సర్దుబాటు చేయనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ ప్రకటించింది. ఈ నెల 17వ తేదీనుంచి తదుపరి నోటీసులు జారీ చేసేవరకు డెన్మార్క్ రాజధాని కోపన్‌హేగన్‌కు విమాన సర్వీసులు నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. అదేవిధంగా ఈ నెల 7 నుంచి దిల్లీ- మాంచెస్టర్, 9 నుంచి దిల్లీ- లండన్ హీత్రూ మార్గాల్లో సర్వీసులను తగ్గించనున్నట్లు పేర్కొంది."భౌగోళిక రాజకీయ పరిస్థితుల వల్ల గగనతలంలో ఆంక్షలు నిరంతరం మారుతున్నాయి. భారత్‌తోపాటు విదేశాల్లోని విమానాశ్రయాల్లో రద్దీ నెలకొంటోంది. దీంతో విమాన ప్రయాణ సమయం భారీగా పెరుగుతోంది. ఫలితంగా సంస్థకు చెందిన వైడ్ బాడీ విమానాల (787-9) షెడ్యూల్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. దీంతో దూరప్రాంత విమానాల షెడ్యూల్‌లో సర్దుబాటు నిర్ణయం తీసుకున్నాం. వాస్తవానికి ఈ ఏడాది వేసవి షెడ్యూల్‌లో ఈ చర్యలు చేపట్టాలని భావించాం. కానీ, మిగతా దూరప్రాంత విమానాల కార్యకలాపాలు సాఫీగా, స్థిరంగా నడిచేలా చూసేందుకు ముందుగానే అమలు చేస్తున్నాం. ప్రయాణికులకు కలిగే అసౌకర్యాన్ని నివారించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నాం" అని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది.

గతేడాది డిసెంబరు తొలివారంలో వేల సంఖ్యలో ఇండిగో సర్వీసులు రద్దయిన విషయం తెలిసిందే. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే చర్యలు చేపట్టిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఱ+జూ).. ఇండిగో వింటర్ షెడ్యూల్‌లో 10 శాతం కోత విధించింది. ఇటీవల రూ.22 కోట్ల జరిమానా విధించడంతో పాటు రూ.50 కోట్లు బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలని ఆదేశించింది.

## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

మొదటిపేజీ తరువాయి

జమ్మూకశ్మీర్ లో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వారు జైషే మహ్మద్‌కు చెందినవారుగా గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జైషేకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులకు సంబంధించి నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. అనంతరం మిలిటెంట్లు పారిపోయారు. ఉదంపుర్ ప్రాంతంలోని గుహల్లో వారు ఉన్నట్టు సమాచారం అందడంతో మళ్లీ గాలింపు చేపట్టారు. గుహలో ఉన్న వారిపై కాల్పులు జరపడంతో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారని.. వారిలో ఒకరు పాక్ జాతీయుడు కాగా మరొకరు స్థానిక వ్యక్తి అని పేర్కొన్నారు. వారి నుంచి ఎం4 కార్బైన్ రైఫిల్స్, ఏకే-47 రైఫిల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

మొదటిపేజీ తరువాయి

స్పీకర్ ఇచ్చిన తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే స్పందిస్తూ... ' నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చా. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్ పార్టీని, అధిష్టానాన్ని విమర్శించలేదు. స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది ఎలక్షన్ కోసం కాదు.. అభివృద్ధి కోసం ఆరాటం. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా' అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నా జీతం నుంచి నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీకి కట్ అవుతున్నాయి. నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యానించారు. కడియం నీతులు చెప్పడం ఆపు. నువ్వు కాంగ్రెస్‌లో చేరావని స్పీకర్ ముందు అంగీకరించు. దిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాలయాపన చేసి అనర్హత నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆధారాలు లేవని ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చారు' అని వివేకానంద తెలిపారు.

# వికారా "బాధలు" అనంతగిరి జిల్లా రైతులకు, విద్యావేత్తలకు ఆదరణ కరువు

» స్థానికేతరుల చేతుల్లో విద్యా సంస్థలు..!
» ఉద్యమ గడ్డ అయిన వికారాబాద్ ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలి
» మా విజ్ఞప్తులు సీఎం, స్పీకర్ లు గ్రహించాలి
» ఉద్యోగ, పట్టభద్రుల, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం





**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి:4,** సుదీర్ఘ చరిత్ర కలిగిన వికారాబాద్ జిల్లా అభివృద్ధిలో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా స్థానిక ఉద్యోగుల, పట్టభద్రుల, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం పెద్దలు ప్రొపెసర్ ఎం. భాగయ్య, రోడ్డు విస్తరణ ఛైర్మెన్ కె. గోపాలరెడ్డి, సి పి. రెడ్డి, సుధాకర్,విట్టల్, రాములు గౌడ్, చంద్రప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బాల్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా ముందు హైదరాబాద్ జిల్లా లో, అంతకుముందు అత్రాఫ్ భల్లా జిల్లాగా ఉండేదనీ,1911నుండి 1950 వరకు నైజాం రాజ్యంలో 37 మండలాలు, 951గ్రామాలు,11 తాలూకాలుగా ఉండేది.అనంతరం 1978 నుండి రంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక స్థానం లభించడంతో ఈ జిల్లా ప్రపంచ పటంలో ప్రత్యేకతను చాటుకుంది.అయితే జిల్లా ఆదాయం తెలంగాణ రాష్ట్రానికి సరిపోయే విధంగా ఉండగా శాస్త్రవేత్తలు, మేధావులు, ఆర్థికవేత్తలు, వ్యాపారులు దీనిపై శ్రద్ధ వహించి అనేక కంపెనీలను స్థాపించారు, తద్వారా జిల్లాలోని రైతులు, వృత్తిదారులు ,సన్న, చిన్న కారు రైతులు తమ వ్యవసాయ భూములను కోల్పోవాల్సి వచ్చింది. అంతేగాక ఆయా కంపెనీలో కూలీలుగా మారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. భూములు కోల్పోయిన రైతులకు విద్యావేత్తలకు ఆదరణ కరువైంది. అసలు జిల్లాలో విద్యకు స్థానం లేదు ఉన్నదంత స్థానికేతరుల చేతుల్లో కి వెళ్ళిపోయిందన్నారు. విద్యనే కాకుండా స్థానిక సంస్థలు, సహకార వ్యవసాయ ఆర్థిక కార్మిక సంస్థలన్నీ కూడా స్థానికేతరుల వేనని గుర్తు చేశారు. హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం లో కూడా జిల్లా విద్యార్థులు2శాతం కూడా లేరని అన్నారు. తెలంగాణ వచ్చిందని సంతోషం వేడుకలు ఉత్సవాలు జరిగాయి కానీ, ఈ జిల్లా వారి పేరు కనీసం వార్తల్లోకి ఎక్కకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇకపోతే 10 ఏళ్ల క్రితం ఏర్పడిన ప్రత్యేక వికారాబాద్ జిల్లాకు ప్రస్తుతం మంచి రోజులు వచ్చాయని భావిస్తున్నామని, ఎందుచేతనంటే ఇదే జిల్లా కు చెందిన నేతలు సీఎం,స్పీకర్ లుగా ప్రాతినిధ్యం వహిస్తుండడం చూస్తే జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పయనిస్తుందని ఆకాంక్షిస్తున్నా మని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి విడిపోయిన తర్వాత నష్టం జరిగిన వికారాబాద్ జిల్లాలో ఐటీ కంపెనీ, ఐఐఎం ఆయుర్వేద వైద్య కళాశాలల నిర్మాణం చేపట్టడంతో పాటు ఐటీ కంపెనీలలో ఈ జిల్లా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లో నియమించుకోవాల్సిన అవసరం ఉందని, అన్ని విద్యార్హతలు ఉన్న వారిని ఐటీ, మెడికల్ వంటి కంపెనీలలో నియమించాలని కోరారు. మా ఈ విజ్ఞప్తులు ముఖ్య మంత్రి, స్పీకర్లు గ్రహించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలో జనరల్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలనీ వారు విజ్ఞప్తి చేశారు.
అనంతరం వికారాబాద్, జిల్లా ప్రత్యేక శేషన్ న్యాయమూర్తి మాయ భ్రమ్మ నర్సింహా, జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రాల ను మర్యాద పూర్వకంగా కలిసి ప్రాంత అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## 14 నుంచి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు

» ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లిఖార్జున్





**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 04:** కురవి శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరుగుతాయని ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లిఖార్జున్ తెలిపారు. శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షులు, సంఘ సేవకులు షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ లతో కలిసి బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14న అంకురార్పణ, 15న మహాశివరాత్రి, శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం, 18న తెప్పోత్సవం, 20న రథోత్సవం, 21న బండ్లు తిరుగుట, 22న వసంతోత్సవం, త్రిశూలస్నానం, నాగవెల్లి, 23న పవళింపు సేవ, 27న శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం, మార్చి 1న పదహారు రోజుల పండుగ జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీ వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన 4వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ జె.రాంచందర్ నాయక్, ఉత్సవ కమిటి చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణల నేతృత్వంలో బ్రహ్మోత్స ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. నర్రా దేవేందర్. కొండూరు వినోద్ కుమార్, విజయ్. ఆనంద్, చిత్రంజన్, హరిబాబు, కె. దేవేందర్, కె.రమణ, కె.చంద్రుడు, సతీష్ కుమార్, సాయి కిరణ్, కిషోర్, విజయభారతి, శ్వేత, స్రవంతి, స్వాతి, లక్ష్మీ, వందన, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యే ఉండి నిరంతర సేవలు. గాదే శివ

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్ పల్లి**
వీధి దీపాల సమస్యలకు పరిష్కారం -- గాదె శివ
కుకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని శిల్పా లేఅవుట్, శ్రీలాపా పార్క్ ప్రైడ్, ఎస్ఎంఆర్, విశ్వాంబర కమ్యూనిటీలలో ఈరోజు వీధి దీపాల ఏర్పాటు పనులు విజయవంతంగా చేపట్టడం జరిగింది. అదేవిధంగా, కొన్ని ప్రాంతాల్లో పాడైన స్ట్రీట్ లైట్లకు మరమ్మతులు కూడా పూర్తి చేయడం జరిగింది.



**వాహనం, ఎలక్ట్రికల్ సిబ్బంది అందుబాటు**

వీధి దీపాల పనులకు సంబంధించిన వాహనం మరియు ఎలక్ట్రికల్ రిపేర్ సిబ్బంది రేపు కాకుండా మరొక రోజు నుంచి మళ్లీ అందుబాటులోకి వస్తారని తెలియజేస్తున్నాము.

**కమ్యూనిటీ పెద్దల సహకారంతో పనులు**

ఈ కార్యక్రమాలు అన్నీ సంబంధిత గేటెడ్ కమ్యూనిటీ పెద్దలతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించడం జరిగింది. ఇదే విధంగా, ఇటీవలే కెపిహెచ్‌బీ సిక్స్త్ ఫేజ్ కాలనీలో కూడా వీధి దీపాలను వెలిగించడం జరిగింది.

**ప్రజల మధ్యే ఉండి నిరంతర సేవలు**

గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వీధి దీపాల సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజల మధ్యే ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నాము. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందేలా మా ప్రయత్నాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.కృతజ్ఞతలు ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ పెద్దలకు, స్థానిక ప్రజలకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, శివ యువగళం టీమ్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రత్యేక ధన్యవాదాలు ఈ సేవా కార్యక్రమాలకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

**– జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి**



**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి:4,** ఎన్నికల నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా, సామరస్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి కోరారు.
బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి, ప్రచార సరళి, వివిధ అనుమతులు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించు కునేలా అందరి సహకారం అవసరం అన్నారు. అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు అదేవిధంగా మైకుల వినియోగాని కి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు.ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధంగా ప్రచారాలు నిర్వహించ కూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు.రాజకీయ పార్టీల తోపాటు స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనలు వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఓటర్లందరికి బూతు స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన17 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒక కార్డును పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను సమర్పించాలని లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వాలీబాల్ లో వికాస్ హైస్కూల్ కు తృతీయ బహుమతి



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 04:** చీఫ్ మినిస్టర్ కప్ టోర్నమెంట్ –2026 లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో వికాస్ హైస్కూల్ విద్యార్థులు తృతీయ బహుమతిని గెల్చుకున్నారు. సైదాబాద్ మండల తహసీల్దార్ శ్రీదేవి, సైదాబాద్ డిప్యూటీ ఈఓ సుకన్య పాల్గొని క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను వికాస్ స్కూల్ కరస్పాండెంట్ విజయలక్ష్మీ, చంద్రశేఖర్ లు అభినందించారు. వాలీబాల్ టీమ్ విద్యార్థులు మహ్మద్ నవాజ్ అలి కెప్టెన్, మహ్మద్ ఆసిఫ్ అహ్మద్ వైస్ కెప్టెన్, మహ్మద్ సాదఖాన్, మహ్మద్ అయాన్. మహ్మద్ రేహాన్ ఆలి, మహ్మద్ ఫహాద్ ఆలి, మహమ్మద్ ముజమ్మిల్ తదితరులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.

## వివక్ష లేని సమాజం నిర్మిద్దాము

» జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్





**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి:4,** సామాజిక న్యాయం, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేటులోని సమావేశ మందిరం లో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ సామాజికపరంగా, వివక్షతో కూడిన సమాజంలో మార్పు రావాలన్న సదుద్దేశంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడాలని, ఏ రూపంలో నైనా అన్యాయని ఎప్పుడూ సమర్థించవద్దని కలెక్టర్ సూచించారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తూ న్యాయమైన, సామరస్య పూర్వకమైన, సాధికారత కలిగిన తెలంగాణ, భారతదేశం కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిబిసిడిఓ మాధవ రెడ్డి లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ ఒక పదం మాత్రమే,

**– ధైర్యంగా ఉండండి అట్టేపల్లి రామప్రభు**
**– మియాపూర్ సీనియర్ నాయకులు**

**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి :–**
శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లో ప్రజారోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో" అట్టేపల్లి లక్ష్మీనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం జరిగింది ఇ కార్యక్రమంలో బిపి , ఈ సి జి, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.,ట్రస్ట్ చైర్మన్ మరియు స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు( ఏఆర్ పి) స్వయంగా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.ఒమేగా హాస్పిటల్స్ డాక్టర్ వెంకటేశ్వర కుమార్,డాక్టర్ గౌతమ్, డాక్టర్ హరీష్, హాస్పిటల్ సిబ్బంది మరియు దశీజా క్యాన్సర్ సెంటర్ నుండి వచ్చిన ప్రముఖ వైద్యులు భాస్కర్ గారు క్యాన్సర్ నివారణ పద్ధతులు మరియు అధునాతన చికిత్సల గురించి ప్రజలకు వివరించారు,మియాపూర్‌లోని ప్రతి పౌరునికి నాణ్యమైన వైద్య సమాచారం అందాలనేదే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.




ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు టీమ్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమం విజయవంతం చేశారు.

## దోమల స్వైర విహారం – నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల వ్యవహారం



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్,స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న తరుణంలో అధికారులు మాత్రం ఆ దిశగా దృష్టి సారించడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. ఎండాకాలం,శీతాకాలం,వర్షాకాలం అనే తేడా లేకుండా నిత్యం దోమలు స్వైర విహారం చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. అనపర్తి మండలంలో రాత్రి,పగలు అనే తేడా లేకుండా విజృంభిస్తుండటంతో వైరల్ జ్వరాలు,ఇతర వ్యాధులు ప్రబలి ఆసుపత్రి పాలు కావాల్సి వస్తుందని వేలకు వేలు ఖర్చు పెట్టవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు తాము వ్యక్తిగతంగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమకాటు నుండి తప్పించుకోలేకపోతున్నామని బాధ వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న దోమల స్వైర విహారం ఆగడం లేదని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టకపోవడంతో దోమల దండయాత్ర పెరిగిపోయిందని అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన విధానం కాదని కనీసం దోమల నివారణకు చేపట్టవలసిన ఏ ఒక్క చర్య మండల, పంచాయతీ స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల రోజు రోజుకి దోమల స్వైరవ్యహారం పెరిగిపోతుందని చీకటి పడితే చాలు బహిరంగ ప్రదేశంలో ఎక్కడా పట్టుమని పది నిమిషాలు కూడా నిలబడలేని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు తీవ్ర ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయకపోవడం నివారణ మందు పిచికారి చేయకపోవడమే గాక కనీసం నామమాత్రపు చర్యలు కూడా చేపట్టకపోవడం పట్ల గ్రామాల ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా ఆరోగ్యంపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ప్రజలు వాపోతున్నారు. దోమ కాటుతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళనకు గురవుతున్నారు.దోమల దండయాత్ర మరింత పెరగక ముందే అధికారులు చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 5, 2026

# ఎన్నికల నిర్వహణ కు ప్రత్యేక బృందాలు

**– ఎన్నికల నిర్వాహకులు జి. రవి**




**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి:4,**
రెండ వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాలు సమన్వయముతో పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రవి అన్నారు.
బుధవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఎన్నికల నోడల్ అధికారులు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి , జోనల్ అధికారులతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలోఅన్ని టీం లు సమన్వయము తో ఎన్నికల విధులు నిర్వహించాలని, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాలు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లు నమోదు చేయాలన్నారు. ర్యాలీలు సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్వహించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు ఫ్లెక్సీలు ముద్రించినట్లు , ప్రింటర్ మరియు ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్య చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలని అన్నారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయడం జరగాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే ఫేడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియా పై ప్రతిష్టంగా నిఘా ఉండాలన్నారు. ఓటర్లను ప్రలోభరిచేలా డబ్బు మద్యం పంపిణీ ఫ్లయింగ్ స్క్వాడ్లు ఎస్ ఎస్ టి తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలనీ, అన్ని టీం లు జాగ్రతగా ఉండి వెహికిల్ పరిమిషన్ సరిగా ఉందా లేదా అని చెక్ చేయాలన్నారు. జోనల్ అధికారులు పోలింగ్ ముందు రోజు పోలింగ్ స్టేషన్ లను చెక్ చేసి మౌళిక సదుపాయాలు త్రాగునీరు, లైట్స్, సి సి కెమెరాలు, వెబ్ కాస్టింగ్, ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైతే అదనంగా వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మీడియా ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలలోకి అనుమతి లేదని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ అనంతరము పోలింగ్ సిబ్బంది వారికీ కేటాయించిన పోలింగ్ కేంద్రం లోనే ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో పిఓ లు



ఏపిఓల ను నియమించడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందిగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఓటరు అవగాహన పై స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం , ఎం సి సి నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.
జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసామని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీలు ముమ్మారం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 36 లోకేషన్ల ను గుర్తించి సిబ్బందిని నియమించడం జరిగిందని, పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే మద్యం, నగదు పై దృష్టి సారించినట్లు తెలిపారు. వ్యయ పరిశీలకులు రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక అబ్యర్థి ఒక లక్ష వరకు కర్చు పెట్టాల్సి ఉంటుందని, బ్యాంక్ ఎకౌంటు ఓపెన్ చేసి నామినేషన్ వేసిన తేది నుండి పెట్టిన ప్రతి ఖర్చు కు సంబంధించి ఒచర్ల పై సంతకంతో పోలింగ్ వరకు అయిన ఖర్చులను రికార్డ్ ప్రకారంగా చూపించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, డిఆర్ఓ మంగి లాల్, ఆర్డిఓ వాసుచంద్ర, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కు 83 అర్జీలు




**భారతీయ వెలుగు,తూ.గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి):**
కొత్త పెన్షన్లు,ఇంటి స్థలాలు,గత ప్రభుత్వంలో లోప భూయిష్టమైన రీ సర్వేతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల నుంచి మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.బుధవారం అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల ప్రజా వేదిక ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇద్దరు స్థానిక ప్రజా ప్రతినిధులు అనపర్తి శివారు కొత్తూరు లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల్లో వివిధ రకాలుగా సుమారు నాలుగు కోట్ల రూపాయల అవినీతి కి పాల్పడ్డారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం మేళవించి సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే చెప్పారు.ప్రజాదర్బార్ లో వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు.అంతే కాకుండా మండల కేంద్రాల్లోనే కాకుండా అందరికీ అనుకూలంగా రెండు మూడు గ్రామాలకు కలిపి ఒక ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), జనసేన అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త రావాడ నాగు, సర్పంచులు గొల్లు హేమ తులసి,వారా కుమారి, పోతంశెట్టి సుభాషిని, మాజీ జడ్పిటిసి కర్రి శేషారత్నం, మాజీ సర్పంచ్ తేనెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ లో భారీ ఫ్లాగ్ మార్చ్

**– మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి**
**– డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి,**



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో వికారాబాద్**
మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారు.
వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ ఆదేశాల మేరకు, మునిసిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో,స్వేచ్ఛాయుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలనే లక్ష్యంతో వికారాబాద్ పట్టణంలో వికారాబాద్ సబ్ డివిజన్ పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, సమస్యాత్మక ప్రాంతాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది.
ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కే. రఘు కుమార్ మాట్లాడుతూ, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, అసాంఘిక శక్తులు తలదూర్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు 24/7 అందుబాటులో ఉంటుందని, ప్రజల రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం అయ్యేలా సహకరించాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది.
ఈ ఫ్లాగ్ మార్చ్‌లో వికారాబాద్ డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కే. రఘు కుమార్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏ ఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 04:**
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని హైదరాబాద్ మీర్ పేట లో సమాచార కమిషనర్ దేశాల భూపాల్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశాల భూపాల్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత కోసమే 2005 లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్‌ను తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు. సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని అన్నారు. ఆర్టీఐ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల్లో పర్యటనలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియోగించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం విడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని తెలిపారు. చట్టం అమలులో మన దేశం ప్రపంచ స్థాయిలో 8వ స్థానంలో ఉన్నదని, రాబోయే రోజులలో నెంబర్ వన్‌గా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, జాతీయ ఉపాధ్యక్షులు గోపీనాథన్ కట్టెకోలా, రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పి.రాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య, కమ్మరి రమేష్,అరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ఆన్‌లైన్ శిక్షణ

**– తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ**



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 04:**
భారతదేశం మరియు విదేశాలలో బలమైన కెరీర్ అవకాశాలను అందించే సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్‌లో ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాల కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ తెలంగాణ అంతటా దరఖాస్తులను ఆహ్వానించిందని నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ విమల రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, పాలిటెక్నిక్ డిప్లొమా మరియు ఇంజనీరింగ్ పూర్తి చేసిన లేదా చదువుతున్న విద్యార్థులకు, అలాగే సాఫ్ట్‌వేర్, ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, డిఫెన్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్, రిటైల్, ఈ–కామర్స్ మరియు విద్య వంటి రంగాల నుండి పనిచేసే నిపుణులకు ఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ మరియు మాస్టర్ ప్రోగ్రామ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ వంటి కార్యక్రమాలను అకాడమీ అందిస్తోంది. శిక్షణ వ్యవధి ఐదు నుండి పది నెలల వరకు ఉంటుంది. మరియు విజయవంతమైన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో జారీ చేయబడిన సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయని ఆమె తెలిపారు.
ఈ కోర్సులు పూర్తి చేసే అభ్యర్థులకు సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్లు, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్‌లు, పెనెట్రేషన్ టెస్టర్లు, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్‌లు, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్లు, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్లు మరియు ట్రైనర్‌లుగా వివిధ పరిశ్రమలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విమల రెడ్డి అన్నారు.
ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలు మరియు రిజిస్ట్రేషన్ కోసం: ఫోన్ 7893141797

# పులి జాడలతో జనం బెంబేలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

పెద్దపులి సంచారం ఇప్పుడు మూడు జిల్లాల వాసులను భయాందోళనకు గురి చేస్తోంది. సిద్దిపేట, యాదాద్రి, జనగామ జిల్లాల సరిహద్దుల్లో తిరుగుతున్నట్లుగా గుర్తించారు. జనగామ మండలంలోని సిద్దెంకి, పెంబర్తి, పెద్దరాంచర్లలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. యాద్రాది భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మీదుగా పెద్దపులి జనగామకు ప్రవేశించినట్లు రైతులు ఆటవీశాఖ, పోలీసులు సమాచారం అందించారు. దీంతో అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి పులి పాదముద్రలను సేకరించారు. వ్యవసాయ బావుల ప్రాంతాల్లో సంచరిస్తూ ఉండోచ్చని కావున వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన పెద్దపులి వరుస గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. తాజాగా ఈ పులి యాదాద్రి భువనగిరి(జజీటజీటసతి ఃఠబీలజీనిజీణతిసతి) జిల్లా రాజపేట మండలం బసంతపూర్ సమీపంలో ఓ లేగదూడపై దాడి చేసి చంపేసినట్లు అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, తాజాగా జనగామ జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామ పరిసరాల వైపు పులి వెళ్లినట్లు పాదముద్రల ఆధారంగా గుర్తించారు. ఘటనా స్థలాల్లో అటవీ శాఖ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. పులి ప్రయాణించే మార్గాల్లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి సంచారం కారణంగా సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వంలో యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు: మాజీ ఎమ్మెల్యే సత్తి




**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణణాతీతమని ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం అనపర్తి లో రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని వైసిపి అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో యూరియా కొరతలేదని ఇదంతా వైసిపి దుష్ప్రచారమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పడాన్ని మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు.ఇంకా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.అన్నదాత సుఖీభవ మొదటి 20 వేలు మొదటి ఏడాది ఇవ్వకుండా ఎగనామం పెట్టారని అన్నారు.ధాన్యం కొనుగోళ్లు లో 30 బస్తాల పరిమితి విధించడం పట్ల మాజీ ఎమ్మెల్యే ఆక్షేపించారు.ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు మిల్లర్లు కు సహకరించారని ఆయన ఆరోపించారు.గత నెల 28,29 తేదీల్లో టిడిపి కంచుకోటగా భావించే పెదపూడి లో యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరిన దృశ్యాలు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే సత్తి అన్నారు.ఎన్నికల ముందు ఒక మాట తర్వాత మరో విధంగా వ్యవహరించడం చంద్రబాబు, రామకృష్ణారెడ్డి కి వెన్నతో పెట్టిన విద్య అని ఆగ్రహం వ్యక్తంచేశారు.రైతుల సమస్యల పై వైసిపి తరపున పోరాడేందుకు, ఉద్యమాలకు సిద్దంగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు.

# ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోడీ మాట్లాడనున్నారు. ఇకపోతే భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయ కుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తార న్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. వారికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడు తోందన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి):**
అనపర్తి మండలం కుతుకులూరు లో 33/11 కెవి సబ్ స్టేషన్ వద్ద "ఆర్ డి ఎస్ ఎస్ పథకం" కింద 85 లక్షల రూపాయలతో అభివృద్ధి పరచిన నిరంతర విద్యుత్ సరఫరా (3 ఫేస్ – 24 గంటలు, పెడపర్తి,పులగుర్త) అనపర్తి మండలం రామవరంలో కోటి 10 లక్షల రూపాయలతో అభివృద్ధి పరచిన నిరంతర విద్యుత్ సరఫరా (3 ఫేస్ – 24 గంటలు,రామవరం) అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని కూటమి నేతలు, గ్రామ ప్రజలు సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను, అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు, సర్పంచ్ గొల్లు హేమ తులసి, పోతంశెట్టి సుభాషిని, మాజీ జడ్పిటిసి కర్రి శేషారత్నం, ఇంకా కూటమి నేతలు,కార్యకర్తలు,ఏపిఇపిడిసిఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలు.. 14 వార్డుల్లో ఏకగ్రీవం..

- మున్సిపల్ లో  సత్తా చాటుతున్న కాంగ్రెస్
- ఆనందోత్సవాల మధ్య సంబరాల్లో కాంగ్రెస్.



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో వికారాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో ఏకగ్రీవ ఫలితాలు వెల్లడవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 14 వార్డుల్లో ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నికయ్యారు. అధికంగా కాంగ్రెస్ ఖాతాలోకి ఏకగ్రీవ వార్డులు చేరాయి. ముఖ్యంగా ఎక్కువ సంఖ్యలో ఉమ్మడి నల్లగొండలోని సూర్యాపేటలో ఏకగ్రీవ ఫలితాలు వచ్చాయి.

- ఎక్కువ సంఖ్యలో ఉమ్మడి నల్లగొండలోని సూర్యాపేటలో ఏకగ్రీవ ఫలితాలు వచ్చాయి.

వివరాల ప్రకారం.. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 14 వార్డుల్లో అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థులు 12 చోట్ల ఏకగ్రీవం కాగా.. బీఆర్ఎస్ నుంచి రెండు వార్డుల్లో ఏకగ్రీవ విజయం అందుకున్నారు. సూర్యాపేట జిల్లాలో అత్యధిక ఏకగ్రీవ ఫలితాలు వచ్చాయి. కొడాదలో మూడు వార్డులు ఏకగ్రీవం కాగా.. యారి భువనగిరి జిల్లాలో రెండు ఏకగ్రీవ ఫలితాలు, వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు చెరో విజయం దక్కింది. అలాగే, మహబూబ్నగర్, మెదక్, పెద్దపల్లి జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యంలో కొనసాగుతోంది. మహిళా అభ్యర్థులకు పెద్ద
జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్కు చెరో విజయం దక్కింది. అలాగే, మహబూబ్నగర్, మెదక్, పెద్దపల్లి జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యంలో కొనసాగుతోంది. మహిళా అభ్యర్థులకు పెద్ద ఎత్తున ఏకగ్రీవ విజయం అందుతున్నాయి.

- వివరాలు ఇలా..

జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ మున్సిపా వార్డు-10 (ఎస్ టి జనరల్)లో పీ. విక్రమ్ (బి ఆర్ ఎస్) ఏకగ్రీవ విజయం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ

మహబూబ్నగర్ జిల్లా మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ వార్డు-58 ( యు ఆర్ మహిళ)లో బి. రమాదేవి (కాంగ్రెస్) ఎన్నిక

మెదక్ జిల్లా మెదక్ మున్సిపాలిటీ వార్డు-32( యు ఆర్ మహిళ)లో గోదల మానస (కాంగ్రెస్) గెలుపు

పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వార్డు-1( యు ఆర్  మహిళ)లో మడిపెల్లి విజయ (కాంగ్రెస్) విజయం

వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపాలిటీ వార్డు-1( యు ఆర్ జనరల్)లో అనంత్ రెడ్డి పటోళ్ల (కాంగ్రెస్) ఏకగ్రీవ ఎన్నిక

వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపాలిటీ వార్డు-15 (ఎస్సీ జనరల్ )లో పీ.విజయలక్ష్మి ( బి ఆర్ ఎస్) విజయం

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ వార్డు-10 (బి సి మహిళ)లో గుండ్లపల్లి వాణి (కాంగ్రెస్) ఏకగ్రీవ గెలుపు

3 వార్డు- 17 ( ఎస్సీ మహిళ)లో చింతల ఉమామహేశ్వరి (కాంగ్రెస్) ఏకగ్రీవ ఎన్నిక ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ వార్డు-15 ( యు ఆర్ మహిళ)లో తమ్మినేని మంగతాయి (కాంగ్రెస్) విజయం నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ వార్డు-10 ( బిసి మహిళ)లో చంద్రకళ పిల్లి (కాంగ్రెస్) ఏకగ్రీవ గెలుపు సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మున్సిపాలిటీ వార్డు-3 ( బిసి మహిళ)లో సులావ నాగలక్ష్మి (కాంగ్రెస్) ఏకగ్రీవ విజయం

సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ వార్డు-11 (యు ఆర్ మహిళ)లో దేవరపల్లి మల్లేశ్వరి (కాంగ్రెస్) ఎన్నిక

సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ వార్డు-21 ( బిసి మహిళ)లో కట్టెబోయిన జ్యోతి (కాంగ్రెస్) గెలుపు

సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ వార్డు-31 ( యు ఆర్ మహిళ)లో యెర్నేని కుసుమ కుమారి (కాంగ్రెస్) ఏకగ్రీవ  ఎనుకునరు.

## గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం: డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

» 20వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొండల్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

» ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షం



**గజ్వేల్, ఫిబ్రవరి 04, భారతీయ వెలుగు** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కొండల్ రెడ్డి విజయానికి మద్దతుగా, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఇప్పటికే 5 గ్యారెంటీలను అమలు చేసిందని, మిగిలిన ఒక గ్యారెంటీని మున్సిపల్ ఎన్నికల అంతరం అమలు చేస్తారన్నారు. ముఖ్యంగా ప్రజా పాలనలో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం, ఈ ఘనత అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. 20వ వార్డు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి కొండల్ రెడ్డిని చేతి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో కప్ప మమత పోచయ్య ఇంటింటి ప్రచారం



**గజ్వేల్, ఫిబ్రవరి 04 భారతీయ వెలుగు** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 1వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కప్ప మమత పోచయ్య గెలుపును కాంక్షిస్తూ బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సమక్షంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రతి ఇంట్లో వెలుగులు నింపుతున్నాయని గుర్తు చేశారు. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు, రైతుబంధు, రైతుబీమా, వృద్ధులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు, కంటి వెలుగు, కేసీఆర్ కిట్ వంటి విప్లవాత్మక మార్పులు చేశారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా, అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని ఎమ్మెల్సీ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. మళ్ళీ కేసీఆర్ నాయకత్వం వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా కారు గుర్తుకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, కప్ప మమత పోచయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, మాజీ జడ్పిటిసి పంగ మల్లేశం, 1వ వార్డు అధ్యక్షులు బాకీ స్వామి, స్వామి,పొన్నాల కుమార్, ఫర్హానా బేగం, పాములపర్తి స్వామి, నర్సింలు, కరుణాకర్, తిరుపతి, గణేష్, రాంబాబు, నవీన్, చంటి ప్రవీణ్, పొన్నాల నర్సింలు, క్యాసారం మహేందర్, ఎర్రవల్లి అశోక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులపై హైడ్రా దౌర్జన్యం సరికాదు

» ప్రత్యామ్నాయం చూపకుండా తొలగింపులు అన్యాయం -- సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆగ్రహం



**బాచుపల్లి, ఫిబ్రవరి 4 భారతీయ వెలుగు** అంబీర్ చెరువు పరిసరాల్లో చిన్నచిన్న కొట్లు ఏర్పాటు చేసుకొని జీవన ఉపాధి కోసం మాంసం, చేపలు, రొయ్యలు విక్రయించుకుంటూ జీవిస్తున్న చిరు వ్యాపారులపై హైడ్రా అధికారులు దౌర్జన్యంగా వ్యవహరించడాన్ని సిఐటియు బాచుపల్లి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, రోడ్డు పక్కన వ్యాపారం వల్ల ఇబ్బందులు ఉంటే చెరువు పక్కనే ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అకస్మాత్తుగా తొలగించడం సరికాదన్నారు. చిరు వ్యాపారులను అక్కడి నుంచి తరిమివేస్తే వారి కుటుంబాల జీవనాధారం పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన నిత్యావసరాలను సరఫరా చేస్తూ, తమ ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా కుటుంబాల పోషణ కోసం కష్టపడుతున్న కార్మికులకు అండగా నిలవాల్సిన హైడ్రా అధికారులు, దౌర్జన్యానికి పాల్పడటం అన్యాయమన్నారు. కార్మికుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. చెరువు పక్కన ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను చిరు వ్యాపారులకు కేటాయించి వారి జీవనోపాధిని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, హైడ్రా అధికారులను సిఐటియు డిమాండ్ చేసింది. అలాగే వ్యాపారాల ద్వారా వచ్చే వ్యర్థాలను చెరువులో పడవేయకుండా తగిన విధంగా నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరింది. చిరు వ్యాపారులపై జరుగుతున్న అన్యాయాలను తక్షణమే నిలిపివేసి, వారిని ఆదుకునే చర్యలు చేపట్టాలని సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

## 15 వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం ఉద్ధృతం

» చేయి గుర్తుపై ఓటు వేసి నక్క సంతోషి రాములు గౌడ్ గెలిపించాలని పిలుపు

» ప్రజల ఆశీర్వాదంతో గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



**గజ్వేల్ ఫిబ్రవరి 04, భారతీయ వెలుగు** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు పెంచింది. బుదవారం వార్డులోని పలు కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి నక్క సంతోషి రాములు గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్లను నేరుగా కలుసుకొని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీర్వాదంతో, పార్టీ కార్యకర్తల మద్దతుతో 15, వ వార్డు అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలన అంటేనే ప్రజా పాలన అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల విశ్వాసం గెలుచుకుందని గుర్తుచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు కావున ప్రజలందరూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు

## రాజరాజేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

» అద్వెల్లిలో ఘనంగా నిర్వహించిన కల్యాణోత్సవం... జగద్గురు విద్యారణ్య భారతి స్వామివారి ఆశీస్సులు పొందిన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 భారతీయ వెలుగు** మేడ్చల్ పరిధిలోని అద్వెల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించిన శ్రీశైలం గౌడ్  శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఈ మహోత్సవానికి విచ్చేసిన జగద్గురు హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యారణ్య భారతి స్వామివారు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , ఆలయ ధర్మకర్త రొయ్యలపల్లి మల్లేష్ గౌడ్ , ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

## ప్రిస్టీన్ ప్లేస్ అపార్ట్‌మెంట్స్‌లో జనరల్ బాడీ మీటింగ్‌కి హాజరైన కార్పొరేటర్ రావుల శేషగిరి



**గాజులరామారం, ఫిబ్రవరి 4 భారతీయ వెలుగు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీ బాలాజీ లేఅవుట్‌లో ఉన్న ప్రిస్టీన్ ప్లేస్ అపార్ట్‌మెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్‌లో బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ నివాసితులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులపై నివాసితులతో విస్తృతంగా చర్చించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సమావేశానికి అవకాశం కల్పించినందుకు, తనపై నమ్మకం ఉంచిన ప్రిస్టీన్ ప్లేస్ అపార్ట్‌మెంట్స్ కమిటీ సభ్యులకు కార్పొరేటర్ రావుల శేషగిరి  ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రావుల పృథ్వి, పాపయ్య, కృష్ణ, మంజునాథ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, అపార్ట్‌మెంట్ నివాసితులు పాల్గొన్నారు.

## పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలి



**భారతీయ వెలుగు బెజ్జంకి, ఫిబ్రవరి 4:** 5ఏళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి పిల్లల ఉజ్వల మైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సిద్దిపేట జిల్లా బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న అన్నారు. బుధవారం బెజ్జంకిలోని  అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు పిల్లలకు బాలామృతం పౌష్టిక ఆహారాన్ని  గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను గర్భిణీలు, బాలింతలు, సద్వినియోగం చేసుకోవాలన్నారు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణి, బాలింతలు కేంద్రానికి వెళ్లి భోజనం చేయాలని సూచించారు. పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంత అవసరమో తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కనక లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# స్టేషన్ఘన్పూర్ ఎన్నికల ప్రచారంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య విస్తృత ప్రచారం

- కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీకి నిజమైన అభివృద్ధి
- స్టేషన్ ఘనపూర్ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యం
- మున్సిపాలిటీలో ఓటు అడిగే నైతిక హక్కు కడియం శ్రీహరికే ఉంది
- గత పాలకులు స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికి చేసింది ఏమీ లేదు
- బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు అభివృద్ధి ఎజెండా లేదు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి
- నియోజకవర్గానికి తన ఎంపీ నిధుల నుంచి రూ.3.5 కోట్ల రూపాయలు మంజూరు ఇచ్చాను
- చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజా సంక్షేమమే తమ లక్ష్యం
- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య






**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4**
స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పాల్గొన్నారు. ఘనపూర్ మున్సిపాలిటీ శివునిపల్లి పరిధిలోని 2, 3, 4, 5 వార్డుల్లో ఆమె విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ స్థానికులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ సమగ్ర అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ముందడుగు వేస్తున్న కడియం కుటుంబానికి మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. తన తండ్రి కడియం శ్రీహరి గారికి రాజకీయ జన్మనిచ్చిన ఘనపూర్ సమగ్ర అభివృద్ధి ఆచరణ రూపం దాల్చాలంటే ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వివిధ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి బుధవారం ఎంపీ శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజకవర్గంలో సాగునీరు, త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం ఇప్పటికే రూ.50 కోట్లతో పట్టణాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటును చేయి గుర్తుకు వేసి కాంగ్రెస్ వార్డు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని, ఇతర పార్టీలు గెలిస్తే స్వప్రయోజనాల కోసం నిధులను దారి మళ్లించే పరిస్థితి ఏర్పడుతుందని విమర్శించారు. గత పాలకులు స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు అభివృద్ధి ఎజెండా లేదని అన్నారు. తాను ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తన ఎంపీ నిధుల నుంచి రూ.3.5 కోట్ల రూపాయలు కేటాయించానని వెల్లడించారు.వాటితో నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు, వీధి దీపాలు వంటి అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రూ.400 కోట్లతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. కడియం కుటుంబం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు సక్రమంగా రావడానికి పార్లమెంటులో నిరంతరం పోరాటం చేస్తున్నానని తెలిపారు. కడియం కుటుంబం స్వలాభం కోసం కాదు... ప్రజల కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించామని, ఆ ఫలితాలే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. మున్సిపాలిటీకి ఇప్పటికే రూ.50 కోట్లు మంజూరయ్యాయని, వివిధ అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత మరో రూ.50 కోట్లతో మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజలను ఓటు బ్యాంకుగా చూడడం లేదని, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. స్టేషన్ ఘనపూర్‌లో 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, వాటిలో 95 శాతం పూర్తయ్యాయని చెప్పారు. మరో దఫా 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి కష్టాలు లేకుండా చూసుకుంటున్నామని, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు అభ్యర్థి గుర్రం హరినాథ్, 3వ వార్డు అభ్యర్థి గుర్రం హైమా, 4వ వార్డు అభ్యర్థి బూర్ల శంకర్, 5వ వార్డు అభ్యర్థి కొంతం రజిత, వార్డు అబ్జర్వర్లు ఇన్చార్జిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గట్టు సంగీత-రమేష్ గౌడ్




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
స్టేషన్ఘన్పూర్ లో ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకొని బుధవారం పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గట్టు సంగీత-రమేష్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ.. ఆప్యాయంగా పలకరిస్తూ.. కాంగ్రెస్ గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.
తాను ఎన్నికైన తర్వాత ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని చెప్పారు. మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపే నాయకత్వాన్ని ప్రజలు చూడబోతున్నారని గట్టు సంగీత రమేష్ గౌడ్ పేర్కొన్నారు. తమను ఆశీర్వదించి గెలిపించాలని, సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని 12వ వార్డు ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ-గట్టయ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
స్టేషన్ఘన్పూర్ లో ఈనెల 11న మున్సిపల్ ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకొని బుధవారం కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ-గట్టయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా.. 11వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ గట్టయ్య మాట్లాడుతూ..11వ వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చామని, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ప్రజలతో నిత్యం సంప్రదింపులు కొనసాగిస్తూ, వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు భరోసా కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. నిజాయితీ, పారదర్శకతతో ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, 11వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని, ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా నీల రాజమ్మ గట్టయ్య ఓటర్ మహాశయులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో బొగ్గు రవాణా వల్ల కలిగే పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
వరంగల్ జిల్లాలో బొగ్గు రవాణా వల్ల కలిగే పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య గారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు రవాణా, దానికి అనుబంధ లాజిస్టిక్స్ కారణంగా రహదారి, రైలు మార్గాల్లో కాలుష్యం పెరుగుతోందా? వరంగల్ జిల్లాపై దాని ప్రభావం ఏ మేరకు ఉందో అధ్యయనం చేశారా? దుమ్ము కాలుష్యం తగ్గించేందుకు, ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా.కడియం కావ్య ,కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు అడిగిన ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి గారు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్‌కు సమీపంలో ఉన్న బొగ్గు గనులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 4 వేల టన్నుల బొగ్గును భూపాలపల్లి గనుల నుంచి ఉప్పల్ రైల్వే సైడింగ్‌కు రహదారి మార్గంలో టార్పాలిన్ కవర్లు వేసిన లారీల ద్వారా సుమారు 56 కిలోమీటర్ల మేర తరలిస్తున్నట్లు తెలిపారు. బొగ్గు రవాణా ప్రభావాలపై ఈ పి టి ఆర్ ఐ ద్వారా గాలి నాణ్యత, శబ్ద కాలుష్యం, నీటి నాణ్యత, సామాజిక అంశాలపై అధ్యయనాలు నిర్వహించామని, ట్రాఫిక్ ప్రభావ అంచనా నివేదికలు కూడా సిద్ధం చేశామని మంత్రి పేర్కొన్నారు. పర్యావరణ అనుమతుల నిబంధనలు, కేంద్ర పర్యావరణ శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తున్నామని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి పర్యావరణ అనుసరణ నివేదికలు సమర్పిస్తున్నా మని మంత్రి స్పష్టం చేశారు. డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. బొగ్గు రవాణా కారణంగా వరంగల్ ప్రాంత ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులకు ఇవి సరిపోతాయా? అంటూ ఎంపీ డా.కడియం కావ్య ప్రశ్నించారు. బొగ్గు లారీల వల్ల గ్రామాల గుండా దుమ్ము మబ్బుల్లా ఎగసిపడుతోందని, చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. కేంద్రం చెబుతున్న నివేదికలకు భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉన్నాయని పేర్కొంటూ, కేవలం కాగితాలపై కాకుండా వాస్తవంగా దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు అమలు చేయాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి

- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కనకదుర్గ కాలనీలో మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్‌జీవో సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని ఎంపీ డా.కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేర్ ఎన్‌జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ సిరీష, వరంగల్ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వాసుధ, సభ్యురాలు మధు, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యుడు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్లు జ్ఞానేశ్వరి, జగన్, చామంతి, జమున, ప్రశాంతి, కల్పన, ప్రభాకర్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు

- ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లిఖార్జున్




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
కురవి శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లిఖార్జున్ తెలిపారు. శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షులు, సంఘ సేవకులు షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ లతో కలిసి బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14న అంకురార్పణ, 15న మహాశివరాత్రి, శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం, 18న తెప్పోత్సవం, 20న రథోత్సవం, 21న బండ్లు తిరుగుట, 22న వసంతోత్సవం, త్రిశూలస్నానం, నాగవెల్లి, 23న పవళింపు సేవ, 27న శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం, మార్చి 1న పదహారు రోజుల పండుగ జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీ వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన 4వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ జె.రాంచందర్ నాయక్, ఉత్సవ కమిటి చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణల నేతృత్వంలో బ్రహ్మోత్స ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. నర్రా దేవేందర్. కొండూరు వినోద్ కుమార్, విజయ్. ఆనంద్, చిత్రంజన్, హరిబాబు, కె. దేవేందర్, కె.రమణ, కె.చంద్రుడు, సతీష్ కుమార్, సాయి కిరణ్, కిషోర్, విజయభారతి, శ్వేత, స్రవంతి, స్వాతి, లక్ష్మీ, వందన, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

- మాజీ ఉప ముఖ్యమంత్రి తాడికొండ రాజయ్య
- 15వ వార్డులో తాటికొండ రాజయ్య తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన నీలం సుజాత-సుధాకర్
- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో,**
స్టేషన్ఘన్పూర్ లో ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తో కలిసి 15వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం సుజాత సుధాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం సుజాత సుధాకర్ మాట్లాడుతూ..ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ.. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమంలో మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నీలం సుజాత సుధాకర్ హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని 15 వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ లో వికాస్ హైస్కూల్ కు తృతీయ బహుమతి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
చీఫ్ మినిస్టర్ కప్ టోర్నమెంట్ -2026 లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో వికాస్ హైస్కూల్ విద్యార్థులు తృతీయ బహుమతిని గెల్చుకున్నారు. సైదాబాద్ మండల తహసీల్దార్ శ్రీదేవి, సైదాబాద్ డిప్యూటీ ఈఓ సుకన్య పాల్గొని క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను వికాస్ స్కూల్ కరస్పాండెంట్ విజయలక్ష్మి, చంద్రశేఖర్ లు అభినందించారు. వాలీబాల్ టీమ్ విద్యార్థులు మహ్మద్ నవాజ్ అలి కెప్టెన్, మహ్మద్ ఆసిఫ్ అహ్మద్ వైస్ కెప్టెన్, మహ్మద్ సాదఖాన్, మహ్మద్ అయాన్. మహ్మద్ రేహాన్ ఆలి, మహ్మద్ ఫహాద్ ఆలి, మహమ్మద్ ముజమ్మిల్ తదితరులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.

# 14 వ వార్డులో.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన పెసరు కృష్ణవేణి-సారయ్య



- 14 వ వార్డులో పార్టీ నేతలు, కాలనీవాసులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన పెసరు కృష్ణవేణి- సారయ్య





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
స్టేషన్ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకొని బుధవారం పార్టీ నేతలు, కాలనీవాసులతో కలిసి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కరాటే బ్లాక్ బెల్ట్ హోదా కలిగి, మానవత విలువలకు ప్రతీకగా నిలిచిన నాయకులు పెసరు కృష్ణవేణి సారయ్య విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలుసుకుని తమ అభివృద్ధి లక్ష్యాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రోడ్ల అభివృద్ధి, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వాగ్దానం చేశారు. అలాగే మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పట్టణ అభివృద్ధి, యువతకు క్రీడల ప్రోత్సాహం, మహిళల భద్రత, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పనపై తమ ప్రణాళికలను వివరించారు. కరాటే ద్వారా శిస్తు, ఆత్మవిశ్వాసం, సేవాభావం అలవర్చుకున్న తమ అనుభవాన్ని ప్రజాసేవలో వినియోగిస్తామని వారు తెలిపారు.నిజాయితీ, సేవ, మానవతే తమ రాజకీయ మార్గదర్శకాలని పేర్కొంటూ, ప్రజలు తమను చేయి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.
9

# సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ఆన్‌లైన్ శిక్షణ

- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
భారతదేశం, విదేశాలలో బలమైన కెరీర్ అవకాశాలను అందించే సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్‌లో ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాల కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ తెలంగాణ అంతటా దరఖాస్తులను ఆహ్వానించిందని నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ విమల రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, పాలిటెక్నిక్ డిప్లొమా మరియు ఇంజనీరింగ్ పూర్తి చేసిన లేదా చదువుతున్న విద్యార్థులకు, అలాగే సాఫ్ట్‌వేర్, ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, డిఫెన్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్, రిటైల్, ఈ-కామర్స్ మరియు విద్య వంటి రంగాల నుండి పనిచేసే నిపుణులకు ఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ మరియు మాస్టర్ ప్రోగ్రామ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ వంటి కార్యక్రమాలను అకాడమీ అందిస్తోంది. శిక్షణ వ్యవధి ఐదు నుండి పది నెలల వరకు ఉంటుంది. మరియు విజయవంతమైన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో జారీ చేయబడిన సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయని ఆమె తెలిపారు. ఈ కోర్సులు పూర్తి చేసే అభ్యర్థులకు సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్లు, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్‌లు, పెనెట్రేషన్ టెస్టర్లు, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్‌లు, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్లు, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్లు మరియు ట్రైనర్‌లుగా వివిధ పరిశ్రమలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విమల రెడ్డి అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలు రిజిస్ట్రేషన్ కోసం: ఫోన్ 7893141797

# 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పొన్నం స్వరూప-రాజయ్య





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
స్టేషన్ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికలు నేపథ్యాన్ని పురస్కరించుకొని బుధవారం పొన్నం స్వరూప-రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పులకరిస్తూ గెలుపు ఆవిష్యతను గడపగడప కు నేతలతో కలిసి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన ఉద్దేశమని చెప్పారు.
ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలనే సంకల్పంతోనే తాను ఎన్నికల బరిలోకి దిగినట్లు పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

- ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్
- 1వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4**
ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికలలో 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఆదరించి, చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 1వ వార్డు ప్రజలకు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. సింగపురం దయాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆప్యాయంగా పలకరిస్తూ.. రేపు ఆవశ్యతను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. ఇంతకుముందు 1వ వార్డు కాలనీలో కాలనీవాసులు దయాకర్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే వార్డు అభివృద్ధిని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు. పేదలు, మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా సేవలు అందిస్తానని అన్నారు.11న జరిగేఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేయి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల నాద దేవస్థానం వైస్ చైర్మన్ తాటికొండ యాదగిరి, నాయకులు సింగపురం ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, సింగపురం శివకృష్ణ, సింగపురం కుమార్, ఆర్ బంగారు నాని, చింత బుజ్జమ్మ, చింత సుశీల, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.”

# ఉమ్మడి జిల్లాలో పురపోరులో జోరు బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి

**- ఎక్కడికక్కడ ప్రచారంలో నేతలు బిజీ**

ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి మున్సిపల్ ఎన్నికలే నాంది పలుకుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. పార్టీ అభ్యర్థులు ఐక్యతతో పనిచేసి ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయనిమాజీ మంత్రి అన్నారు. తెలంగాణను బీడు భూమిగా మార్చిన కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్‌తోనే నగర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారన్నారు. కారు
గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఇదిలావుంటే పురపాలక ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి పక్కా వ్యూహంతో దూసుకుని పోతోంది. ఉమ్మడి జిల్లాలో పురపాలక పీఠాలను కైవసం చేసుకునేందుకు ముఖ్య నేతలంతా రంగంలోకి దిగారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే అద్భుతమైన ఫలితాలు రాబట్టేందుకు పని చేయాలని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కీలకమైన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటుగా ఆర్మూర్, బోధన్, భీంగల్ పురపాలక పీఠాలపై గులాబీ జెండాను ఎగురవేసేందుకు నేతలంతా రంగంలోకి దిగారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తన నియోజకవర్గంలోని భీంగల్ మున్సిపాలిటీని స్వాధీనం చేసుకునేందుకు అడుగులు వేస్తున్నారు. గెలుపు గుర్రాలనే ఎంపిక చేసి బరిలోకి దింపారు. ఆర్మూర్‌లో వరుసగా గులాబీ జెండాను రెపరెపలాడించేందుకు ఆశన్నగారి జీవన్ రెడ్డి చురుగ్గా వార్డుల్లో కలియ తిరుగుతున్నారు. బోధన్‌లో షకీల్ దంపతులు విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తూ దూసుకు పోతున్నారు. నిజామాబాద్ నగరంలో మరోసారి సత్తా చాటేందుకు బిగాల గణెశ్ గుప్తా తనదైన శైలిలో వ్యూహాలను రచిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో మొత్తం నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. కామారెడ్డి పురపాలక సంఘం లో వరుసగా మూడోసారి బీఆర్ఎస్ జెండాను ఎగిరేసేందుకు ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్ ప్రణాళికలు రచిస్తున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి వీజీ గౌడ్‌తో సమన్వయం చేసుకుంటూ కార్యరంగంలో దూసుకు పోతున్నారు. అన్ని వార్డుల్లో కాంగ్రెస్, బీజేపీతో బలంగా తలబడే నాయకులకు కౌన్సిలర్ టికెట్లు కేటాయించి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మైనార్టీ ఏరియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏర్పడిన అసంతృప్తిని అనుకూలంగా మార్చుకునేందుకు గంప గోవర్ధన్ పాటు పడుతున్నారు. ఎల్లారెడ్డిలోనూ సగానికి ఎక్కువ సీట్లు గెలిచి బీఆర్ఎస్ జెండాను మరోసారి ఎగిరేసేందుకు జాజాల సురేందర్ ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. బాన్సువాడలో పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి పురపాలక ఎన్నికల ద్వారా గట్టి సమాధానం ఇచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు బలంగా పని చేస్తున్నాయి. బిచ్కుంద మున్సిపాలిటీలో తొలిసారి ఎన్నికలు జరుగుతుండటంతో బీఆర్ఎస్ నేతలంతా కౌన్సిలర్‌గా పోటీ చేసి విజయం సాధించేందుకు భారీగా ఉత్సాహం చూపుతున్నారు. ఈ ఎన్నికలను మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సవాల్‌గా తీసుకుని పని చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల గుర్తులపై ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ పోరులో కారు గుర్తుతో ప్రజల్లోకి బలంగా వెళ్లి వారి మద్ధతును కూడగట్టేందుకు బీఆర్ఎస్ నేతలంతా ప్రయత్నాలు మొదలు పెట్టారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 5, 2026

# అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో జోరందుకున్న ఎన్నికల ప్రచారాలు

**– ఓటర్లను ప్రసన్నం కోసం అభ్యర్థుల తపనలు**

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేట పురపాలక సమరంలో ప్రధాన పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ తమ ఎన్నికల ప్రచారాలను వేడెక్కిస్తున్నారు. 20 వార్డులతో మమేకమైన అందోలు-జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికలను కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సవాలుగా తీసుకొని మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో పోటా పోటీగా ప్రచారాలను నిర్వహిస్తున్నారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో పోటీదారులు ఓటర్ల వద్దకు వెళ్లి లెక్కకులేని హామీలు ఇస్తూ ఆకర్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రం కావడంతో ఎన్నికల పోరు





17వ వార్డ్ అభ్యర్థి గణేష్



పదో వార్డ్ ఇంటింట ప్రచారం పట్లోళ్ల రేఖ ప్రవీణ్



15వ వార్డ్ చిట్టిబాబు



19 వ వార్డు అభ్యర్థి రత్నపురి రేఖ జగన్నాథం









రసవత్తరంగా కొనసాగుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులే కాకుండా స్వతంత్ర అభ్యర్థులు సైతం తమతమ ప్రచారాలతో మున్సిపాలిటీ ఎన్నిలను హోరెత్తిస్తున్నారు. ఈ మున్సిపాలిటీలో వార్డుల రిజర్వేషన్లు తారుమారు కావడంతో ఎంతోమంది ఆశావాహుల ఆశలు ఆవిరయ్యాయి. అయినా అనుకూలమైన వార్డులలో పోటీకి దిగడం విశేషంగా చెప్పవచ్చు. ఇక్కడ మున్సిపాలిటీ ప్రజలు ఎవ్వర్నీ ఆశీర్వదిస్తారో తెలియని పరిస్థితి మాత్రం నెలకొందని చెప్పక తప్పదు. ఏది ఏమైనాప్పటికీ ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతుందో వేచి చూడాల్సిందే.

# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026

**– ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 4**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో నిర్వహించనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026ను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు హాజరయ్యారు.
ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోహర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్నికల నియమావళి, ప్రచార నిబంధనలు, వ్యయ పరిమితులు, అనుమతులు, చట్టపరమైన అంశాలపై సుదీర్ఘంగా వివరించారు.
ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని, అందులో భాగంగా పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి ఎన్నికల సంఘం రూపొందించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం న్యాయంగా, స్వేచ్ఛగా, భయరహిత వాతావరణంలో జరగాలన్నదే ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.
అభ్యర్థులు తమ ప్రచారంలో మత, కుల, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని, ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా గౌరవప్రదంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరిగినా ఎన్నికల





సంఘం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.
జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో ఖర్చు విషయంలో అభ్యర్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి అభ్యర్థికి గరిష్ఠంగా లక్ష రూపాయల వరకు మాత్రమే ఖర్చు చేసే అవకాశం ఉందని, ఆ పరిమితిని మించితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రచారం సమయంలో అభ్యర్థుల వద్ద రూ.10,000 కంటే ఎక్కువ నగదు ఉంచరాదని, బ్యాంకు లావాదేవీల ద్వారానే ఖర్చులు నిర్వహించాలని సూచించారు.
ఎన్నికల వ్యయానికి సంబంధించిన ప్రతి ఖర్చును ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రచార వాహనాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, సభలు, సమావేశాలు, ప్రచార సామగ్రి ఖర్చులన్నీ స్పష్టంగా చూపించాల్సి ఉంటుందని తెలిపారు. వ్యయ నివేదికలను సమయానికి సమర్పించకపోతే అభ్యర్థిత్వంపై ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు.
ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎన్నికల ఏజెంట్లు, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్ల నియామకానికి సంబంధించిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఏజెంట్ల బాధ్యతలు, వారి అధికారాలు, ఎన్నికల రోజు పాటించాల్సిన నిబంధనలను సవివరంగా వివరించారు.
అనంతరం పట్టణ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. అభ్యర్థులు ప్రచారానికి ఉపయోగించే వాహనాలు, సౌండ్ బాక్స్‌లు, ర్యాలీలు, సభలు, రోడ్ షోలు నిర్వహించాలంటే తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ప్రచారం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
అలాగే ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ, డబ్బు పంపకం, బహుమతుల పంపిణీ వంటి అక్రమ చర్యలను పూర్తిగా నియంత్రిస్తామని, అలాంటి చర్యల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో పోలీస్ తనిఖీలు మరింత కఠినంగా ఉంటాయని వివరించారు.
ఈ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఆర్వోలు, ఎన్నికల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వార్డు స్థాయి అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వడంతో కార్యక్రమం సాఫీగా ముగిసింది.
మొత్తంగా జమ్మికుంట మున్సిపాలిటీలో జరగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది అని పాల్గొన్న అభ్యర్థులు అభిప్రాయపడ్డారు.

# కమ్యూనిస్టు యోధుడు మగ్దూం మొహియుద్దీన్ జయంతి వేడుక

**భారతీయ వెలుగు , అందోలు**
ఉర్దూ కవి స్వర్గీయ మగ్దూం మొహియుద్దీన్ 118వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మగ్దూం మొహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గం జోగిపేట ప్రధాన కార్యాలయంలో ఆ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపల సత్యం, అధ్యక్షులు మెట్టు రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ మగ్దూం మొహియుద్దీన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ వేడుకలకు జోగిపేట పట్టణ





కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువజన నాయకులు చోటు ఖాన్, పోసానిపేట సర్పంచ్ గోపాల్ లు హాజరై మాట్లాడుతూ ప్రముఖ ఉర్దూ కవి..కమ్యూనిస్ట్ యోధుడు.. అందోల్ ముద్దు బిడ్డ మగ్దూం మొహియుద్దీన్ పేరుతో ప్రెస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని పాత్రికేయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రేమ్ కుమార్, ప్రసాద్ గౌడ్, సంగమేశ్వర్, నాగరాజు. రాజు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల జోలికి వస్తే వినాశనం తప్పదు

**– దేవదేవుడికి అపచారం చేస్తే అంతే సంగతులు**
**– వైసిపికి టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి హెచ్చరిక**

వైసీపీ నాయకులపై టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హిందువుల ఆరాధ్య దైవం కలియుగ వేంకటేశ్వర స్వామి, హిందువుల ఆధ్యాత్మిక రాజధాని తిరుమల క్షేత్రాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని సూచించారు. తిరుమల చుట్టూ రాజకీయాలు తిరిగితే వినాశనమే జరుగుతుందన్నారు. వైసీపీ నాయకులు తిరుమల చుట్టూ గిరిప్రదక్షిణ చేసి పుణ్యం సంపాదించుకోవాలని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. 2019 నుంచి 2024 వరకు తిరుమలలో చేసిన అపచారాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని భాను ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. వైవీ సుబ్బారెడ్డి ఢిల్లీకి వచ్చి కల్తీ నెయ్యిపై నీతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. భవిష్యత్తులో తామే అధికారంలోకి వస్తామని వైసీపీ నేతలు అనుకుంటున్నారని.. భోగి పండుగకు డ్యాన్సులు, దీపావళికి టపాసులు తప్ప జైత్రయాత్ర చేసేది లేదని వ్యంగ్యంగా విమర్శించారు. మనిషిలాగా ప్రవర్తించాలి కాని ఆంబోతులాగా కాదని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి సూచించారు. ఏపీ ప్రజలు ఇప్పటికే వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేశారని, అయినా సిగ్గు లేకుండా స్వామివారితో రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూలో నెయ్యి కాకుండా కల్తీ పదార్థాలు వాడారని సిట్ నివేదికలో స్పష్టంగా ఉందని భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కొందరు వైసీపీ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక రాక్షస పాలనలో ఉన్నామా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలకు జైత్రయాత్ర అనేది లేదని, ఎన్నడూ లేని విధంగా దీపావళికి జగన్ మోహన్ రెడ్డి టపాసులు కాల్చారని విమర్శించారు. టపాసులు కాల్చుకోవడానికి వైసీపీ నేతల శేష జీవితం సరిపోతుందని ఆయన సెటైర్ వేశారు. 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల పాలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతుంటే జగన్ మోహన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని అన్నారు. టా÷-గ్గ÷ట్ తిరుమలగా వైసీపీ నేతలు పని చేస్తున్నట్లు విమర్శించారు. వైసీపీ దుర్మార్గులు ఇప్పుడు ఏపీ మీద పడ్డారన్నారు. పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వస్తున్నారని.. వైసీపీ నేతలు ఏడుస్తున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో ధృతరాష్ట్ర పాలన జరిగిందంటూ ఆయన వ్యాఖ్యానించారు. సిట్ నివేదికలో కోట్ల రూపాయలు హవాలా మార్గంలో చేతులు మారాయని తేలిందని భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. కల్తీ నెయ్యి వెనుక ఉన్న కుట్రదారులు, పాత్రధారులు బయటకు వస్తారని తెలిపారు. కుల రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌ను వేదికగా చేసుకోవద్దని సూచించారు. ఆంబోతులను రోడ్లపైకి వచ్చి.. ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఈరోజు ఇంకో నాయకుడు (జగన్) గుంటూరుకు బయలుదేరారని చెప్పారు. రోడ్డుపై ఆంబోతులు గొడవ చేస్తే వదిలేస్తామా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆందోళనలు.. జగన్ ప్రీ ప్లాన్ స్కెచ్‌గా భావిస్తున్నామని తెలిపారు. తాడేపల్లి నుంచి వచ్చిన ఆదేశాల మేరకే గందరగోళం చేస్తున్నారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు.

## బడ్జెట్ కసరత్తులో ఆర్థిక మంత్రి పయ్యావుల
## వివిధ శాఖల అధికారులతో ప్రీ-బడ్జెట్ సమాలోచనలు

**– ఐదుశాఖలకు చెందిన మంత్రులతో రసు భేటీలు**
**– 14న బడ్జెట్ సమర్పణకు ముమ్మరంగా కసరత్తు**

ఈనెల 14వ తేదీన 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఆ శాఖ అధికారులు ఈ పక్రియను వేగవంతం చేశారు. బడ్జెట్ కసరత్తులో భాగంగా ఆర్థిక మంత్రి వరుసగా ప్రీ-బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఐదు శాఖలకు చెందిన మంత్రులతో సమావేశాలు పూర్తయ్యాయి. మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవి కుమార్, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనితలతో వరుస సమావేశాలు జరిపారు. ఈ సమావేశాల్లో ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు, ప్రాధాన్యతలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ శాఖల మంత్రులు తమ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రికి సమర్పించారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయించేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించేలా బ్జడెట్ కూర్పు సాగుతోంది. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కేటాయింపులు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపులకు ఎస్క్రో ఖాతాలు తెరుస్తామని స్పష్టం చేశారు. ఈ బ్జడెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు సమాచారం. తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. వివిధ వర్గాలకు అందించే సంక్షేమ పథకాలకూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోడ్ల అభివృద్ధిపైనా ఈ బ్జడెట్‌లో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పాత హోల్స్ రోడ్లు, కొత్త రోడ్ల నిర్మాణానికి ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. హార్టికల్చర్ రంగ అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు, లాజిస్టిక్స్ సెక్టార్ వృద్ధిపై సర్కార్ ప్రత్యేక ఫోకస్ పెట్టనుంది. అంతేకాకుండా, జల్ జీవన్ మిషన్ పథకాన్ని వేగవంతం చేసేందుకు తగిన ప్రణాళికలు, నిధుల కేటాయింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బ్జడెట్ కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం (ఫిబ్రవరి 3) చర్చలు జరిపారు. అలాగే మిగిలిన శాఖల మంత్రులతోనూ త్వరలో సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

## ఫోన్ బ్లాక్ చేయడంపై ఆగ్రహం
## ప్రియుడిని కిరాతకంగా చంపిన ప్రియురాలు

ప్రియుడు తన ఫోన్ నెంబర్ బ్లాక్ చేశాడన్న కోపంతో ఓ యువతి దారుణానికి ఒడిగట్టింది. ప్రియుడిని అతి కిరాతకంగా కత్తితో పొడిచి చంపేసింది. ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. బిలాస్‌పూర్‌కు చెందిన 25 ఏళ్ల కమ్తా ప్రసాద్ సూర్య వంశీ హోటల్‌లో సర్వర్‌గా పని చేస్తున్నాడు. తన స్నేహితులతో కలిసి హోటల్‌కు దగ్గరలో ఇళ్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆరు నెలల క్రితం అతడికి ఇన్‌స్టాగ్రామ్‌లో 22 ఏళ్ల రోషిణి సూర్యవంశీతో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా ప్రేమగా మారింది. కలిసి తిరిగే వారు.. ఫోన్‌లో గంటలు, గంటలు మాట్లాడుకునే వారు. అయితే, గత మూడు రోజుల నుంచి ప్రసాద్ వింతగా ప్రవర్తించటం మొదలెట్టాడు. రోషిణి ఫోన్ నెంబర్‌ను బ్లాక్ చేశాడు. దీంతో రోషిణి తీవ్ర ఆగ్రహానికి గురైంది. అతడు వేరే అమ్మాయితో తిరుగుతున్నాడేమోనన్న అనుమానం వచ్చింది. మంగళవారం మధ్యాహ్నం కత్తి తీసుకుని ప్రసాద్ ఉండే ఇంటి దగ్గరకు వెళ్లింది. ప్రసాద్ తలుపు తెరవగానే అతడి మొబైల్ ఫోన్ ఇవ్వాలని డిమాండ్ చేసింది. అతడు ఇందుకు ఒప్పుకోలేదు. ఇద్దరి మధ్యా గొడవ మొదలైంది. కట్టలు తెంచుకున్న కోపంతో రోషిణి ప్రసాద్‌పై కత్తితో దాడి చేసింది. నేరుగా అతడి గుండెపై పొడిచింది. ప్రసాద్ గట్టిగా అరవటంతో లోపల ఉన్న ఫ్రెండ్ బయటకు వచ్చాడు. ప్రసాద్ నేలపై రక్తపు మడుగులో పడిపోయి ఉన్నాడు. ఆ ఫ్రెండ్ వెంటనే ప్రసాద్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లాడు. ప్రసాద్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయినట్లు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.నిందితురాలు రోషిణిని అరెస్ట్ చేశారు. పోలీస్ అధికారి మాట్లాడుతూ.. 'ఆ యువతి మృతుడి ఇంటికి వచ్చింది. అతడి ఫోన్ ఇవ్వమని డిమాండ్ చేసింది. గొడవ సందర్భంగా కత్తితో అతడి గుండెపై పొడిచింది. అతడు అక్కడికక్కడే చనిపోయాడు' అని తెలిపారు. కాగా, బీజేపీ నాయకుడు,
జిల్లా పంచాయత్ ప్రెసిడెంట్ రాజేష్ సూర్యవంశీకి ప్రసాద్ మేనల్లుడని తెలుస్తోంది.

# భక్తిశ్రద్ధలతో బిజిగిర్ షరీఫ్ గ్రామంలో షబే బరాత్ వేడుకలు

» రాత్రంతా జాగరణ... ప్రార్థనలతో మార్మోగిన మస్జిద్లు, దర్గాలు

» మానవజాతి శ్రేయస్సు కోసం ప్రత్యేక దువాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 4**

జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలో ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో షబే బరాత్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలోని జామే మస్జిద్, అలాగే హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో ప్రార్థనలు నిర్వహించారు.

షబే బరాత్ అనేది అల్లాహ్ తన సృష్టి అయిన మానవుల భవిష్యత్తును నిర్ణయించే పవిత్ర రాత్రిగా ఇస్లాం ధర్మంలో విశ్వసించబడుతుంది.



ఈ రాత్రి అల్లాహ్ ప్రతి వ్యక్తికి సంబంధించిన విధిరాతను, జీవనోపాధిని (రిజక్), ఆయుష్షును, విజయాలను, పరీక్షలను నిర్ణయిస్తాడని ముస్లింల విశ్వాసం. అలాగే గత ఏడాది పొడవునా చేసిన పాప--పుణ్యాల లెక్కలు అల్లాహ్ ఎదుట ప్రవేశపెట్టబడతాయని, నిజమైన మనసుతో ప్రార్థిస్తే అల్లాహ్ కరుణ వర్షిస్తాడని మతపండితులు తెలిపారు.

ఈ సందర్భంగా మస్జిద్లలో ప్రత్యేక నమాజులు నిర్వహించారు. పవిత్ర ఖురాన్‌ను సుదీర్ఘంగా పఠించారు. మానవజాతి శాంతి, ప్రపంచ శ్రేయస్సు, దేశంలో సుఖసమృద్ధులు నెలకొనాలని ప్రత్యేక దువాలు చేశారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా మత గురువులు మౌలానా నౌమాన్ హష్మి,



మౌలానా ఇర్ఫాన్ రజా, మౌలానా అక్మల్ రజాలు ఖురాన్ లోని సూక్తులను, అల్లాహ్ కరుణ, క్షమాగుణాల ప్రాముఖ్యతను వివరించారు. వారు మాట్లాడుతూ షబే బరాత్ రాత్రి మానవుడు తన గత జీవనాన్ని సమీక్షించుకుని పశ్చాత్తాపంతో అల్లాహ్‌ను ప్రార్థించాల్సిన పవిత్ర సందర్భమని పేర్కొన్నారు.

అనంతరం మౌలానా నౌమాన్ హష్మి ప్రవక్త మహమ్మద్ (స) జీవితం నుంచి ఒక మహత్తర సంఘటనను వివరిస్తూ, ప్రవక్త సతీమణి లిహజ్రత్ అయిషా (ర.అ)లితో సంబంధిత సంఘటనను సభకు వివరించారు. ఒక రాత్రి ప్రవక్త (స) జన్నతుల్ బఖీ ఖబరస్తాన్‌కు వెళ్లి అక్కడ నిద్రిస్తున్న మృతుల మన్నింపు కోసం అల్లాహ్‌ను ప్రార్థించారని, అల్లాహ్ కరుణ ఈ రాత్రి ప్రత్యేకంగా కురుస్తుందని ఆ సంఘటన ద్వారా తెలుస్తుందని చెప్పారు. ఈ సంఘటన షాబాన్ నెల 15వ తేదీ అర్ధరాత్రి చోటుచేసుకున్నదిగా ఇస్లామీయ చరిత్రలో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

ఈ పవిత్ర రాత్రి సందర్భంగా ముస్లిం సోదరులు తమ పూర్వీకుల సమాధులను సందర్శించి మగ్ఫిరత్ (మన్నింపు) కోసం ప్రత్యేక దువాలు చేశారు. ఖబరస్తాన్‌లో ప్రవేశించే సమయంలో "అస్సలాము అలైకుం యా ఆహలల్ ఖుబూర్" అంటూ సమాధుల్లో నిద్రిస్తున్న వారికి శాంతి శుభాలు కోరుతూ ప్రార్థనలు చేశారు. సమాధులను సందర్శించడం ద్వారా మనిషికి జీవన సత్యం గుర్తుకు వస్తుందని, ఆత్మ పరిశీలన కలుగుతుందని ఉలేమాలు వివరించారు.

దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలీ, హజ్రత్ సయ్యద్ ముర్తుజా షావలీ, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలీ రహమతుల్లాహ్ అలైహిమ్ల సమాధులను భక్తులు దర్శించుకుని ప్రార్థనలు చేశారు. రాత్రంతా జాగరణ చేస్తూ నమాజులు ఆచరించారు.

షాబాన్ మాసం రమజాన్‌కు ముందస్తు సిద్ధత కాలమని, ప్రవక్త మహమ్మద్ (స) ఈ నెలలో ఎక్కువగా ఉపవాసాలు పాటించి రమజాన్‌కు సిద్ధమయ్యేవారని మతపండితులు గుర్తుచేశారు. ఈ నెలలో నిర్లక్ష్యం చేయకుండా ఆత్మశుద్ధి చేసుకుని రమజాన్‌ను ఆహ్వానించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు లతీఫ్ హుస్సేన్, అహ్మద్, జలీల్, ఇమ్రాన్ హుస్సేన్, తాజ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి..అందుబాటులో ఉండి సేవ చేస్తా..

-4 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కవిత ముదిరాజ్





**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 4వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కవిత ముదిరాజ్ గారు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డ్ మహిళలతో కలిసి నిర్వహించిన ఈ ప్రచారంలో ఆమె చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. తనను ఆశీర్వదించే గెలిపిస్తే అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నీలం కవిత భరోసా ఇచ్చారు.ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ చీరలతో మహిళలు నిర్వహించిన ఈ ప్రచారం అందరినీ ఆకర్షించింది.

## చిరునవ్వుతో చిట్టిబాబు ఇంటింటి ప్రచారం

**-స్వాగతం పలుకుతున్న 15వ వార్డు ప్రజలు**

**-ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి**

**-నాయకున్ని కాదు ప్రజా సేవకునిగా పని చేస్తా**





**భారతీయ వెలుగు , అందోలు**

అందోలు -జోగిపేట మున్సిపల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 15వ వార్డ్ అభ్యర్థిగా ఏ. సత్యనారాయణ నన్ను ఆశీర్వదించి గెలిపించాలని, ఆయన బుధవారం నాడు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా గెలిపించినట్లయితే నాయకునిగా కాకుండా ప్రజా సేవకునిగా పనిచేస్తానని ఆయన అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన 15వ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలు సిసి రోడ్లు డ్రైనేజీ సీసీ కెమెరా కమ్యూనిటీ హాల్ పలు సమస్యలను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకు వెళ్లి ఆయన సహకారంతో సమస్యలన్నింటికీ పరిష్కారమయ్యే దిశగా పనిచేస్తా నని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు చోటు ఖాన్, ఆఫీస్, పార్టీ నాయకులు నవీన్, అశోక్, వీరేశం తదితరులు పాల్గొన్నారు

## భారీ కాన్వాయ్‌తో మాజీ సిఎం జగన్ రాక

**- గుంటూరు రోడ్డుపై కిలోమీర్ల మేర ట్రాఫిక్ జామ్**

మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించేందుకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి నుంచి గుంటూరుకు బయలుదేరి వెళ్లారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి మంది మార్బలంతో గుంటూరుకు బయలుదేరారు. ఈ క్రమంలో గుంటూరు - విజయవాడ రహదారిపై సుమారు 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో కనీసం అంబులెన్స్‌లకు కూడా దారి లేకుండా పోయింది. ట్రాఫిక్ భారీగా స్తంభించడంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ట్రాఫిక్ ఇబ్బందులపై అయితే గతంలో పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో జగన్ పర్యటనల సందర్భంగా జరిగిన పరిణామాల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో పోలీసు ఆంక్షలు విధించారు. ఎడ్లపాడు జాతీయ రహదారిపై వైసీపీ నేతల వాహనాలను పోలీసులు నిలిపివేస్తున్నారు. గుంటూరులో జగన్ పర్యటనకు వెళ్లకుండా ఆంక్షలు పెట్టి, పలువురు వైసీపీ నేతలకు నోటీసులు ఇచ్చారు. మరోవైపు పల్నాడు జిల్లా నుంచి గుంటూరుకు వైసీపీ కేడర్ తరలివెళ్తోంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సత్తెనపల్లి మండలం నందిగామ అడ్డరోడ్డు దగ్గర తనిఖీలు నిర్వహించి ఎక్కడికక్కడ వైసీపీ నేతలను పోలీసులు అడ్డుకుంటున్నారు. మరోవైపు.. జగన్ గుంటూరు పర్యటనకు అనుమతి ఇవ్వాలని వైసీపీ నాయకులు పోలీసు అధికారులను కోరారు. అందుకు పోలీసులు నిరాకరించారు. గుంటూరు జిల్లా పరిధిలో పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎక్కడా బహిరంగ సభలు, సమావేశాలకు అనుమతి లేదని జిల్లా పోలీసు యంత్రాంగం ప్రకటన జారీ చేసింది. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినా, సాధారణ జనజీవనానికి ఇబ్బందులు కలిగించినా చర్యలు తప్పని గుంటూరు పోలీసులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా కీలక నిర్ణయం

**- 8వ వార్డ్ రెబల్ అభ్యర్థిత్వం నుంచి ఉపసంహరణ**

**- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన తూర్పటి లింగయ్య**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 4**

రానున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026 నేపథ్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తూర్పటి లింగయ్య కీలక రాజకీయ నిర్ణయం తీసుకున్నారు. రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తూర్పటి లింగయ్య నేడు అధికారికంగా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు, పార్టీ ఐక్యత, క్రమశిక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తూర్పటి లింగయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొదితల ప్రణబ్ సమక్షంలో ఆయన ఈ ప్రకటన చేశారు.

ప్రెస్ మీట్‌లో తూర్పటి లింగయ్య మాట్లాడుతూ,



కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు తనకు శిరోధార్యమని తెలిపారు. పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని, వ్యక్తిగత ఆశయాలకన్నా పార్టీ విజయం ముఖ్యమని పేర్కొన్నారు. అందుకే రెబల్ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొని, కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన అభ్యర్థిని గెలిపించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారిక అభ్యర్థి విజయం కోసం ఇంటి ఇంటి ప్రచారం, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై ప్రచారం నిర్వహిస్తానని తూర్పటి లింగయ్య హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఏకతాటిపై నిలబడి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వొదితల ప్రణబ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ క్రమశిక్షణ, ఐక్యతకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. తూర్పటి లింగయ్య తీసుకున్న నిర్ణయం పార్టీకి బలాన్ని చేకూరుస్తుందని, ఇది ఇతర నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం కోసం పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

ఈ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, వార్డు స్థాయి కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. తూర్పటి లింగయ్య నిర్ణయాన్ని వారు స్వాగతిస్తూ, పార్టీ విజయం కోసం కలిసి పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మొత్తంగా 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా మారే దిశగా ఈ పరిణామం కీలకంగా మారింది అని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అభ్యర్థులు ప్రవర్తన నియమావళి అనుసరించాలి

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 4:**

పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో ఎన్టిపిసి పిటిఎస్ లోని కాకతీయ కళ్యాణ మండపంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్ అభ్యర్థులకు అందజేశారు. ఈ హ్యాండ్ బుక్ లో పేర్కొన్న నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. సందేహాల నివృత్తి కోసం అభ్యర్థులు రిటర్నింగ్ అధికారులను, రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఎలెక్షన్ సెల్ ను సంప్రదించవచ్చని అన్నారు. ప్రచారంలో ఉపయోగించే వాహనాలకు నగర పాలక సంస్థ నుంచి అనుమతి పొందాలని అన్నారు. ఈ అనుమతి పత్రాన్ని వాహనంపై ప్రదర్శించాలని అన్నారు. ఎన్నికల వ్యయ పరిమితి రూ. 1.50 లక్షలకు మించరాదని అన్నారు.





ఎన్నికల కమిషన్ నిర్దేశించిన రేట్ల ప్రకారం అభ్యర్థి వ్యయం లెక్క కట్టడం జరుగుతుందని అన్నారు. ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరగడానికి అభ్యర్థులు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. మైకులు, లౌడ్ స్పీకర్లు ఉపయోగించుకోవడానికి అనుమతి కోసం మీసేవా కేంద్రాల్లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ర్యాలీలపై కూడా పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని అన్నారు. నిర్ణీత వేళల్లోనే ప్రచారం చేయాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తనిఖీలు నిర్వహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు కూడా గస్తీ తిరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే నగర పాలక సంస్థ కార్యాలయంకు సమాచారం ఇవ్వాలని అన్నారు. శిక్షకులు స్వరూప్ చంద్, శ్రీనివాస్ అభ్యర్థులు అనురించాల్సిన ప్రవర్తన నియమావళిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వడంతోపాటు అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజారాణి, వ్యయ పరిశీలకులు సుజాత, కృష్ణ మోహన్, రవిబాబు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వేంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సి.ఐ.లు ఇంద్రసేనారెడ్డి, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్డీ చేసిన పచ్చడి మెతుకులే దిక్కా...

**- హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ ఎస్ శ్రీనివాస్**

**భారతీయ వెలుగు -హైదరాబాద్:**

చదువుతో విజ్ఞానం విజ్ఞానంతో వినయం వస్తుందని మన పెద్దలు మనకు బోధించిన, విజ్ఞానవంతులు ఎంతోమంది పీ.హెచ్. డీ చేసిన పచ్చడి మెతుకులే దిక్కవుతున్నాయని, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన, ఇంటర్లో నాలుగైదు సార్లు ఫెయిల్ అయిన డిగ్రీలో మరో మూడు సార్లు ఫెయిల్ అయిన, అనంతరం ఏదో ఒక సబ్జెక్టులో నిష్ణాతులై పనిచేస్తున్న పీహెచ్డీ డిగ్రీ లేకున్నా లక్షలలో వేతనాలు పొందుతున్న విద్యావంతులు ఒకవైపు అయితే, ఎన్నో కష్టాలకోర్చి పగలనకారేయనకా



కష్టపడి డాక్టరేట్ సంపాదిస్తే, తెలంగాణ రాష్ట్రంలో వివిధ విద్యా సంస్థలో, అనేక కార్యాలయాల్లో వారికి కేవలం వేలల్లో వేతనాలు ఇస్తూ ప్రతిభకు త్రిలోధకాలు ఇస్తున్నారని, ఇదే పీహెచ్డీ చేస్తే అమెరికా సంయుక్త రాష్ట్రాలలో, దక్షిణ కొరియా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో వారికి ఇచ్చే గౌరవం అమోఘం. ఆయా దేశాలలో విజ్ఞానానికి ఇస్తున్న విలువ ప్రతిభకు కడుతున్న పట్టం మన దగ్గర లేకపోవడం దురదృష్టకరం ఇది సిగ్గుపడవలసిన విషయమని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి యువతను, ఇనిస్టిట్యూట్లో డాక్టరేట్ చేయిస్తే పీహెచ్డీ వచ్చిన విద్యావంతులు తీవ్ర నిరాశలో ఉన్నారని ప్రభుత్వాలు ఇకనైనా ప్రతిభకు గుర్తింపు ఇవ్వాలని, మన యువత విజ్ఞానాన్ని మన దేశం వినియోగించుకోవాలని, అలాంటి తరం దేశ విదేశాలలో మగ్గడం మన దేశం సిగ్గుపడవలసిన విషయమని ఇకనైనా పీహెచ్డీకి గౌరవం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనివాస్ హెచ్చరించారు.

# ఆపరేషన్ స్మైల్ -- XII కార్యక్రమంలో 38 మంది బాల కార్మికులకు విముక్తి -- జిల్లా ఎస్పీ డా. శబరీష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 4**

మహబూబాబాద్‌జిల్లా పోలీస్ కార్యాలయం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జనవరి నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ -- XII కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.

2026 జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టి మొత్తం 38 మంది బాలకార్మికులను గుర్తించి విముక్తి కల్పించామని, వారిలో 33 మంది బాలురు, 5 మంది బాలికలు ఉన్నారని వెల్లడించారు. వీరిలో 14 సంవత్సరాల లోపు 4 మంది, 14 సంవత్సరాల పైబడిన 34 మంది చిన్నారులు ఉన్నారని వివరించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై మొత్తం 18 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం మహబూబాబాద్ మరియు తొర్రూరు డివిజన్ల పరిధిలో పోలీసు శాఖతో పాటు మహిళా



శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, సంబంధిత ఎన్‌జీఓల సమన్వయంతో నిర్వహించబడిందన్నారు. ప్రధానంగా బాలకార్మికులు ఎక్కువగా పనిచేస్తున్న ప్రాంతాలను గుర్తించి వాటిని బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి, పెట్రోల్ బంకులు, చికెన్ సెంటర్లు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, సూపర్ మార్కెట్లు, హోటళ్లు, బేకరీలు, నిర్మాణ పనులు, వివిధ వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఈ తనిఖీలలో గుర్తించిన చిన్నారులు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందినవారుగా గుర్తించామని, సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

ప్రతి డివిజన్ పరిధిలో పోలీస్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. బాలకార్మిక వ్యవస్థ పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని, చిన్నారులను అక్రమంగా పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డా. శబరీష్ హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన....

**- అదనపు ఎస్పీ మహేందర్....**

**మెదక్ జిల్లా ,ప్రతినిధి, ఫిబ్రవరి04( భారతీయ వెలుగు న్యూస్):-**

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రామాయంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి, గొల్లిపర్తి, రెడ్డి కాలనీ, ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న భద్రతా ఏర్పాట్లపై రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ , ఎస్ఐ బాలరాజ్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని,



అప్రమత్తతతో ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ గారు సూచించారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు



నిర్వర్తించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రామాయంపేట్ లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సిబ్బందికి అప్రమత్తంగా ఉంటూ తనిఖీ చేయాలని, ప్రజలకు సూచిస్తూ 50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేకపోతే నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంట రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐ బాలరాజ్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీ కేఎస్ రాష్ట్ర నూతన కార్యవర్గ ఆత్మీయ అభినందన సభ...

**●కేజీ కేఎస్ రాష్ట్ర కార్యవర్గానికి అభినందనలు - సమ్మయ్య గౌడ్ చిలువేరు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 4**

మహబూబాబాబాద్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.రాష్ట్ర బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేయాలని తీర్మానించడం జరిగింది. దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది పాల్గొని



జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో ఎన్నుకున్న నూతన కార్యవర్గానికి సమాజ సేవకులు, చిలువేరు సమ్మిగౌడ్ మెమెంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తోపాటుగౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్ ఎలికట్టె విజయకుమార్ గౌడ్, వంగ సదానందం గౌడ్, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేశం, వివిధ జిల్లాల నుండి వచ్చిన కేజీ కేఎస్ నాయకులకు,సంఘం రాష్ట్ర ఆఫీస్ బేవర్స్ బొలగాని జయరాములు, గౌని వెంకన్న , బాల్నే వెంకట మల్లయ్య, వి వెంకట నరసయ్య, గౌని సాంబయ్య ,చౌగాని సీతారాములు, బూడిద గోపి, ఎస్ రమేష్ గౌడ్, ఎస్ వెంకట్ గౌడ్, మడ్డి అంజిబాబు, బుర్ర శ్రీనివాస్, యమ గాని ఎంకన్న ,రాగిరు కృష్ణయ్య, కొండం కరుణాకర్, మెరుగు వీరస్వామి, తదితరులకు అభినందనలు తెలియజేశారు...

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 4**

మహబూబాబాద్ జిల్లాలో సమాజంలోని వ్యక్తుల నడవడిక సక్రమంగా ఉండాలంటే చట్టాలను ఆచరించటం ఒక్కటే మార్గమని అయితే చట్టాలను తెలుసుకున్నప్పుడే ఆచరణ సాధ్యమవుతుందని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ అన్నారు. బుధవారం సంస్థ ఆధ్వర్యంలో కంబాలపల్లి హైస్కూల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మనిషి పుట్టుక నుంచి



చనిపోయేదాకా ప్రతి దశ చట్టం చట్టంలో ఇమిడి ఉంటుందని కాబట్టి చట్టాల గురించి అవగాహన తప్పనిసరి అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి ఇది చట్ట వ్యతిరేకమని నాకు తెలియదని అనే అవకాశం లేదని దీనిని చట్టం ఒప్పుకోదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉచిత న్యాయ సేవల చట్టం, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ తదితరాలను వివరించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన లఘు చిత్రాలు రక్షణ మరియు స్ఫూర్తిలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉప్పలయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 60 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సువర్ణ సమ్మేళనం

**●1963- 64 హెచ్ఎస్సీ బ్యాచ్ హుజూర్ నగర్**

**●అత్యతగా పలకరింపులు ఘనంగా సన్మానోత్సవాలు**

**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 5 సూర్యపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం**

అమెరికాలో(ఇండక్టెడ్ ఇన్ టు డిస్టింగు షుడ్



ఇన్వెంటర్స్ గ్యాలరీ ఆఫ్ ఈస్ట్ మాన్ కోడాక్ కంపెనీ) స్థిరపడి ఎన్నో విజయాలు సాధించి హుజూర్ నగర్ కుమంచి పేరు తెచ్చి భారతదేశానికి తిరిగి వచ్చిన కన్నె గుండ్ల రామ్ నరసయ్య వచ్చిన శుభ సందర్భంగా 60 సంవత్సరాల తర్వాత బుధవారం కోట లక్ష్మీనరసింహారావు తోటలో పూర్వ విద్యార్థుల సువర్ణసమ్మేళనం నిర్వహించారు ఒకరికి ఒకరు ఆప్యాయతగా పలకరించుకుని ఆనంద ఉత్సవాల మధ్య అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు 19 63-64 హెచ్ ఎస్ సి హుజూర్ నగర్ జడ్పీ హైస్కూల్ బ్యాచి పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా జరుపుకున్నారు జ్ఞాపికగా ఫోటోలు తీసుకొని ఒకరికి ఒకరు సన్మానం చేసుకొని గ్రూప్ ఫోటోలు పంచుకున్నారు తోటి స్నేహితుల బాగోగులు కూడా ఒకరికి ఒకరు పలకరించుకుంటూ తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముత్తినేని వెంకటేశ్వర్లు వేముల వెంకటేశ్వర్లు ఒక్క వంతుల కోటేశ్వరరావు కన్న గుండ్ల రామ్ నర్సయ్య ఎంబి దేవదానం డేవిడ్ రాజ అలుగుబెల్లి లక్ష్మారెడ్డి అలుగుబెల్లి కృష్ణారెడ్డి కోట సూర్యప్రకాశవ ఆకు మడుపుల హనుమంతు కుక్కడపు కాశయ్య కర్నాటి రామయ్య తదితరులు

# ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం...



**- రాంపూర్ గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ ( నెల్లి రాజు)...**

**మెదక్ జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి04(భారతీయ వెలుగు న్యూస్):-**

గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతా, గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడపడమే నా నా లక్ష్యమని కొల్చారం మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ ( నెల్లి రాజు ) అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. బుధవారం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో మాట్లాడుతూ ఆలయాల వద్దకు కరెంటు సరఫరా తో పాటు గ్రామంలో మురికి కాలువల మరమ్మత్తులు తోపాటు సిసి రోడ్డు ఇరువైపులా మట్టి వేషయమని పేర్కొన్నారు ప్రజల దాహార తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు తో పాటు తన సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు గ్రామంలో



విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి బల్బులు బిగించామన్నారు ప్రభుత్వం నుంచి విడుదలైన అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పది లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజలు నమ్మకాన్ని మమ్ము చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేయడమే నా లక్ష్మన్నారు ఏది ఏమైనా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు నా సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు నల్ల పోచమ్మ గుడి వద్దకు కరెంట్ సరఫరా లేకపోవడంతో గత పది సంవత్సరాల నుంచి గ్రామస్తులు గతంలో పాలించిన సర్పంచులను అడిగిన పట్టించుకోలేదని తెలిపారు విద్యుత్ అధికారులతో మాట్లాడి ఐదు స్తంభాలు వేసమన్నానారు విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం వేరే చోటికి మార్చి గుడికి కరెంటు సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు బాలమణి మధు రాందాస్ గోవర్ధన్ రెడ్డి విట్టల్ రెడ్డి సాయిరాం రవి ముదిరాజ్ విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ సంగమేశ్వర్ రెడ్డి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# న్యాయవాదికే న్యాయం లేకపోతే... సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?





**మొయినాబాద్ భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 04:**

న్యాయవాదుల్లో ఆగ్రహ జ్వాలలు మొయినాబాద్ మండల్ కేతిరెడ్డిపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. స్వప్న (34) అనే యువ న్యాయవాదిని హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. హత్యకు గురైన స్వప్న మృతదేహం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనపై న్యాయవాదుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ దారుణ హత్యను నిరసిస్తూ చేవెళ్ల కోర్టును న్యాయవాదులు బైకాట్ చేశారు. న్యాయవాదుల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "న్యాయవాదికే న్యాయం లేకపోతే... సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?" అంటూ న్యాయవాదులు ఆవేదనను తెలుపుతున్నారు. ఆస్తి తగదలే ఈ హత్యకు కారణమని తెలుస్తుంది.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ టౌన్ పరిధిలో 20 మంది రౌడీషీటర్ల బైండోవర్:

**●టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 4**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మున్సిపాలిటి ఎన్నికల్లో ప్రజలు భయం లేకుండా, స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మహబూబాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం 20 మంది రౌడీషీటర్లను మహబూబాబాద్ ఎమ్మార్వో సమక్షంలో బైండోవర్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు



పాల్పడకుండా ఉండాలనే షరతులతో ఎమ్మార్వో వారి నుండి షూరిటీ తీసుకుని సెల్ఫ్ షూరిటీపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై లు సిహెచ్ . అరుణ్ కుమార్, టీ. ప్రశాంత్ బాబు, ఎస్.కె . షాకీర్, బి. మౌనిక, ఎండీ. అలీం హుస్సేన్, యు . సూరయ్య మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఏ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ముఫ్తి అంజద్ అలీ ఖాస్మి

**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 4 దేవరకొండ. నల్గొండ జిల్లా**

దేవరకొండ పట్టణంలోని స్థానిక డిండి చౌరస్తాలోని ఈద్గా కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఏ ఎస్టేట్ కార్యాలయాన్ని బుధవారం నాడు దేవరకొండ ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉపాధిలో రాణించాలని, నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగి ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న ఎం ఏ ఎస్టేట్ నిర్వహకులు జేసీబీ బాబా మరియు అబ్రార్ ఖాసిమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్. అజీముద్దీన్,



ఎండి జావిద్ అలీ, ఎం డి ఇలియాస్ పటేల్, యండి ఖుద్రతుల్లా, యండి ఇమ్రాన్, యండి షబ్బీర్, యండి అసిఫ్, యమ్ ఏ ముత్తఖి, యండి వాజీద్ పాషా, ఎస్ కె నవీద్, ఎస్ డి మొయిన్ పాషా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు

## రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సిల్ ను వేలంవేయబడును

**50% శాతానికి వసూలు వేలం వేయబడును**

**4 ఫిబ్రవరి భారతీయ వెలుగు సికింద్రాబాద్**




సికింద్రాబాద్ రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సిల్ సర్వీస్ లో అన్ క్లైమ్ పార్సిల్ వాటి గడువు ముగిసిపోవడంతో తీసుకెళ్లని పార్సలను వేలం పాట ద్వారా వేలం వేయాలని రాణిగంజ్ డిపో మేనేజర్ ఈ శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలియజేయడం అయినది తేదీ 06-02-2026 శుక్రవారం నాడు మధ్యాహ్నం 14:00 నుండి సాయంత్రం17:00 రాణిగంజ్ డిపో ఆవరణలో వేలంపాట నిర్వహించడం జరుగుతుంది వేలంపాటలో వస్తువుల వివరాలు క్లాత్, ఎలక్ట్రికల్, జర్నల్, ఆటోమొబైల్, మొదలగు వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు కనుక ఆసక్తి ఉన్నవారు ఈ వేలంపాటలో పాల్గొనవచని డిపో మేనేజర్ తెలిపారు

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 5, 2026

# పారిశుద్ధ్య కార్యక్రమములో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా

మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 05

బుధవారం రోజున ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమము.కమిషనర్ జిహెచ్ఎంసి వారి ఆదేశానుసారము నేడు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం లో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ లోని లాలాపేట్ ఫ్లైఓవర్ , విష్ణుపురి కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జ్ మరియు తాళ్లబస్తి రైల్వే అండర్ బ్రిడ్జి పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం జరిగినది.

కార్యక్రమంలో జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్ మల్కాజిగిరి సర్కిల్ వారు మాట్లాడుతూ లాలాపేట్ ఫ్లైఓవర్ పైన ప్లాస్టిక్ కవర్లలో చెత్త తెచ్చి అతివేగంగా వెళుతూ విసిరివేయుచున్నారు అని అలా చేయటం వల్ల పాద చారులకు ఇతర వాహనదారులపై పడి ప్రమాదాలు కూడా సంభవించుచున్నాయని అపరిశుభ్రంగా అసౌకర్యం గా ఉంటుందని, అట్టివారికి భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించినారు, గతంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి ఫ్లైఓవర్ పై అనేకసార్లు ప్రమాదాలు కూడా జరిగాయని ప్రజలు



దయచేసి ఫ్లైఓవర్ పైన చెత్తలు విసిరివేయడం మానాలని తెలిపినారు, ప్రతి ఇంటికి జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు తమ ఇంటిలోని చెత్తను అందించి ప్రతి నెల 100 రూపాయలు ఇచ్చినట్లయితే మన నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చుదుకోవచ్చని తద్వారా అంటువ్యాధుల ప్రబలకుండా ఉంటాయని అందం అందమైన నగరంగా కూడా ఉంటుందని తెలిపినారు. బహిరంగ చెత్త ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంత కాలనీవాసులకు అవగాహన కల్పించటం మైకుల ద్వారా నిఘా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం తదితర కార్యక్రమాలు చేపట్టుచున్నట్టు తెలిపినారు రోడ్ల పైన చెత్త మరియు భవన నిర్మాణ వ్యర్థాల వేసిన వారికి భారీ జరిమానాలు విధించుచున్నట్లు గత 2 రోజుల పాటు సుమారు 20వేల వరకు జరిమానాలను విధించినట్లు తెలిపినారు, రోడ్లపై చెత్త వేసి వారికి మరియు భవన వ్యర్థాలు వేసిన వారికి జరిమానాలు విధిస్తూనే ఉంటామని తెలిపినారు కార్యక్రమంలో శ్రీమతి జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్ మల్కాజిగిరి శ్రీ మహేశ్వర్ కార్యనిర్వాహక ఇంజనీరు మౌనిక అసిస్టెంట్ ఇంజనీరు ఘన డ వ్యర్థ మరియు శ్రీనివాస్ సూపర్వైజర్ యాదగిరి జవాన్, బుడంపల్లి గిరి,వసంత అలీ నవాజ్ చిట్టిబాబు ప్రభాకర్ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఏ తదితరులు పాల్గొని శానిటేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని పర్యవేక్షించినారు

## ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా

ఎల్కతుర్తి పిబ్రవరి 04
భారతీయ వెలుగు

ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం సాయంత్రం ఎస్సై ఏ.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ ఉబేదుల్లా ఆధ్వర్యంలో స్టేషన్ కానిస్టేబుల్స్‌తో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉపయోగించి ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులపై ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు ముఖ్య సూచనలు ఎస్ఐ ఉబేదుల్లా వివరించారు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు గౌరవించడం,



సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని పోలీస్ అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, పలువురికి చాలన్లు విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఉబేదుల్లా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.పోలీస్ శాఖ చేపడుతున్న ఈ చర్యలతో ఎల్కతుర్తి మండల కేంద్రంలో రోడ్డు



భద్రత మరింతమెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్‌లో ఆర్టీసీ బస్సుల ఢీకొన్న ఘటన, ప్రయాణికుల్లో ఆందోళన

ఎల్కతుర్తి పిబ్రవరి 04భారతీయ వెలుగు

హనుమకొండ డిపో, సిరిసిల్ల డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఎల్కతుర్తి చౌరస్తా (అంబేద్కర్ సర్కిల్) వద్ద ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రాంతంలో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతుండటంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు డ్రైవర్లకు సరైన అవగాహన, మార్గనిర్దేశం కల్పించకపోవడమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణమని ఎల్కతుర్తి మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సదుద్దేశంతో ఎల్కతుర్తి సర్కిల్‌ను



సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినప్పటికీ, డ్రైవర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ప్రమాదాలు కొనసాగుతున్నాయని విమర్శిస్తున్నారు.సంబంధిత డిపో మేనేజర్లకు పలుమార్లు సమాచారం అందించినప్పటికీ, బస్టాండ్‌లో నిలపాల్సిన బస్సులను రోడ్డుపైనే నిలిపి ప్రయాణికులను ఎక్కించడం, దించడం, రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేయడం వంటి అవకతవకలు కొన సాగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను డిపో మేనేజర్ల దృష్టికి తీసుకెళ్లినా, అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, సరైన మార్గనిర్దేశకాలు, కఠిన చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించి, ఆర్టీసీ సంస్థ ప్రతిష్ఠను కాపాడడంతో పాటు ప్రజల ప్రాణాలను రక్షించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

చింతపల్లి ఫిబ్రవరి 4 భారతీయ వెలుగు న్యూస్

చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి బుధవారం ఉపాధి హామీ కూలీలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ గారు పరిశీలించి, కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పనులను నాణ్యతతో, పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సర్పంచ్ సూచించారు. అనంతరం



గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్వయంగా వడ్డించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ



వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు

## పాటి, బొగంపల్లి రోడ్లను పరిశీలించిన డి .ఆర్. డి .ఓ .పి డి. కిషన్,

●రోడ్డు నిర్మాణానికి ఫిర్యాదు పై స్పందించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4:

నెన్నెల మండలంలోని కోణంపేట (పాటి), మన్నెగూడెం (బొగంపల్లి) ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలు సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు రోడ్డు నిర్మాణం పై చేసిన ఫిర్యాదు పై కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మంచిర్యాల జిల్లా డిఆర్డిఓ పిడి. కిషన్. గిరిజన గ్రామాలను సందర్శించి పరిశీలించారు. గిరిజన గ్రామాలకు రోడ్డు



మరియు కల్వర్ట్ మంజూరు,సీఎం గిరివికాస పథకం క్రింద మంజూరు అయిన బోర్లకు విద్యుత్ లైన్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎండీపీవో అబ్దుల్ హై, మన్నెగుడెం సర్పంచ్ మధుకర్,ఎపివో నరేష్,ఈసి స్వామి,టి. ఎ కళ్యాణ్, ఎఫ్.ఎ చీకటి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సమన్యాయం,సామాజిక సాధికారతే లక్ష్యం - తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ.

- తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలు.

పినపాక తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పినపాక తహసీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాలకు సముచిత, సమాన న్యాయం కల్పించాలని ఉద్దేశంతో ఆ దిశగా ఆశయ సాధన కోసం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం గా



జరుపుకోవడం జరుగుతుందని,సామాజిక సమానత్వం, సోదరభావం ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ సహాయకులు వై.శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు అఖిల్, జిపిఓలు సతీష్ కుమార్, వెంకటమ్మ, లక్ష్మయ్య, నాగయ్య, నాగరాజు, రామకృష్ణ, నవీన్, యువకుమార్, ముద్రాక్షకులు రవికుమార్, భూభారతి ఆపరేటర్ అఖిల్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..





16వ వార్డులో ఒక్కసారి అవకాశం ఇవ్వండి:
స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి

సదాశివపేట
04 ఫిబ్రవరి (భారతీయ వెలుగు న్యూస్ ):

సదాశివపేట పట్టణంలోని 16వ వార్డులో స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దొడ్ల విజయలక్ష్మి , భారీ సంఖ్యలో కార్యకర్తలతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ, తన సతీమణి దొడ్ల విజయలక్ష్మికి పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి చేసి, పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజలందరికీ న్యాయం చేసే విధంగా పని చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి మాట్లాడుతూ, పెద్ద మనసుతో తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని అన్నారు. ఒకే వ్యక్తికి పదేపదే అవకాశం ఇవ్వడం కాకుండా, కొత్త అభ్యర్థినైన తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో వెంకటాపురం హేమలత, పట్నం సరిత, గువ్వల లక్ష్మి, దొడ్ల మంగమ్మ, దొడ్ల లక్ష్మి, దొడ్ల ఈశ్వరమ్మ, మేకల అఖిల తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు విద్యుత్ మోటర్ తొలగింపు.

పినపాక, ఫిబ్రవరి 4,
భారతీయ వెలుగు న్యూస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం లోని పాండురంగాపురం గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్‌కు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటర్లను ఎంపీడీఓ వెంకటేశ్వర రావు తొలగించారు. పినపాక మండలం లోని పాండురంగాపురం , వెంకటరావుపేట, గ్రామాల్లో ఆయన ఇంటింటికి భగీరథ నల్లాలను పరిశీలించారు. ఈ చర్యల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అక్రమ కనెక్షన్లను గుర్తించి తొలగించారు. గ్రామంలో ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ



చర్యలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ చర్యలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ప్రశాంతి, నాగిని, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో విఫలం కారణంగానే చొప్పదండిలో సీఎం రేవంత్ రెడ్డి సభ

-బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్

చొప్పదండి(భారతీయ వెలుగు న్యూస్):

కొత్తగా ఏర్పడినటువంటి మున్సిపాలిటీలో బిజెపి గెలుస్తుందని భయంతో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సభ పెట్టడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు తనానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరుకు నిదర్శనం. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు కౌలు రైతులకు రైతు భరోసా, రైతుబంధు, వృద్ధాప్య పెన్షన్, నిరుద్యోగ భృతి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, మహిళలకు లాప్టాప్ లు స్కూటీలు ఇచ్చిన తర్వాతనే ఎన్నికల్లో ఓటు అడగాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ డిమాండ్ చేశారు.



## కల్వకుర్తి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థి రామస్వామి మద్దతుగా మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ ప్రచారం



కల్వకుర్తి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 4

13వ వార్డు కల్వకుర్తి మున్సిపాలిటీ అభ్యర్థి రామస్వామి మద్దతుగా 13వ వార్డు కల్వకుర్తి ఇన్చార్జిగా మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ ప్రచారంలో భాగంగా ఈరోజు ఉదయం ప్రచారం చేయడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ 100% గెలుస్తుందని మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ అన్న వెంట 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రామస్వామి ముఖ్య నాయకులు కార్యకర్తలు అతికేసంకెలో పాల్గొన్నారు



Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131